11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 | సంచిక : 60 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | గురువారం 6 నవంబర్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి..!

## సీఎం రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు..!



- ఈ విషయాన్ని కవిత చెప్పారు: రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శ
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి
- జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదని విమర్శించారు. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.



## తెలంగాణ సరిహద్దు సమీపంలో కాల్పుల మోత... ముగ్గురు మావోయిస్టుల మృతి

- ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్
- కూంబింగ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి
- మృతదేహాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న బలగాలు
- జనవరి నుంచి ఇప్పటివరకు 477 మంది మావోయిస్టుల హతం
- ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వెల్లడి

వివరాలు 2లో..

## రైలు ఢీకొని ఆరుగురు భక్తుల మృతి



- మీర్జాపూర్‌లో ఘోర రైలు ప్రమాదం
- పట్టాలు దాటుతున్న ఆరుగురు భక్తుల దుర్మరణం
- కార్తిక పౌర్ణమి స్నానం కోసం వారాణాసికి ప్రయాణం
- చునార్ స్టేషన్‌లో ఆగకుండా వెళ్లిన ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని ఘటన
- మృతుల కుటుంబాలకు సీఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

వివరాలు 2లో..




## రేవంత్ రెడ్డికి మేమెందుకు భయపడతాం!

- ఎలాంటి తప్పు చేయలేదని, అందుకే భయపడేది లేదన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి 3 ఫీట్లు ఉన్నాడని, కానీ 30 ఫీట్లు ఉన్నట్లుగా డైలాగులు కొడతాడని చురక
- కాంగ్రెస్ రాష్ట్రాల ఎన్నికలు తెలంగాణ నుంచి డబ్బులు వెళుతున్నాయని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:**తాను ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తికి ఎందుకు భయపడతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ఉన్నది 3 ఫీట్లే అని, కానీ 30 ఫీట్లు ఉన్నట్లుగా డైలాగులు కొడతాడని విమర్శించారు. ఆయన ఏదో పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తనను తాను అంతకంటే ఎక్కువగా ఊహించుకోవద్దని సూచించారు. తమపై పెట్టే ఉత్తి కేసులు నిలబడవని అన్నారు. ఎన్నికలకు

వివరాలు 2లో..

## ముందు ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలి

- రేవంత్ రెడ్డి సవాల్‌పై కిషన్ రెడ్డి ఘాటు స్పందన
- కాళేశ్వరం విచారణ తమ ఎన్నికల హామీ కాదని వ్యాఖ్య
- తమపై అనవసర ఆరోపణలు మానుకోవాలని రేవంత్‌కు హితవు
- కేసీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలంటూ గతంలో సవాల్ విసిరిన సీఎం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ముదిరిన మాటల యుద్ధం

వివరాలు 2లో..



## పరిగిలో 3 వేల కోట్లతో అభివృద్ధి పనులు.. త్వరలో ఫోర్ లైన్ రోడ్డు పూర్తి చేస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:**గత పదేళ్లలో కృష్ణా నదిపై బీఆర్ఎస్ ఒక్క ప్రాజెక్ట్ కూడా కట్టలేదన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. గత పదేళ్లు రాష్ట్ర వనరులను దోపిడి చేశారని ఆరోపించారు.

వివరాలు 2లో..

## హర్యానాలో ప్రతీ 8 ఓటర్లలో ఒకరు ఫేక్..

### రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు




- మొత్తం ఓటర్లలో 12.5 శాతం ఫేక్ ఓటర్లే
- బ్రెజిల్ కు చెందిన మోడల్ హర్యానాలో మూడు ఓట్లు
- ఒకే మహిళ వందసార్లు ఓటేసిందని రాహుల్ ఆరోపణ

**హైదరాబాద్ పెన్ పవర్:**హర్యానా ఎన్నికల్లో భారీగా అక్రమాలు జరిగా యని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఉదయం 'హైడ్రోజన్ బాంబ్' పేరుతో మీడియాతో

వివరాలు 2లో..



## తిరుమల లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం

- ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తాం..
- తితిదే పరిధిలోని ఆలయాల్లో నిత్యాన్నదానం
- కరీంనగర్, దుబ్బాకలో శ్రీవారి ఆలయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల దేవదేవుడి పవిత్రతను పెంచాలనేది బోర్డు నిర్ణయమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

**ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తాం..**

"గతంతో పోలిస్తే తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయి. భక్తులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన పదార్థాలతో రుచికరమైన భోజనం అందిస్తున్నాం. తిరుమలలో రోజూ 1.5లక్షల నుంచి 2లక్షల మంది భక్తులు

వివరాలు 2లో..

## సీఎం కుర్చీ కోసం కర్ణాటకలో కాంగ్రెస్ ఆట.. బీజేపీ వ్యంగ్య పోస్టు

- ఏఐ జెనరేటెడ్ వీడియో షేర్ చేసిన బీజేపీ
- నవంబర్ విప్లవం కోసం కౌంట్ డౌన్ మొదలైందంటూ క్యాప్షన్
- కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందన్న వార్తలపై బీజేపీ ఎద్దేవా

**హైదరాబాద్ పెన్ పవర్:**కర్ణాటక ప్రభుత్వంలో 'నవంబర్ విప్లవం' చోటుచేసుకోనుందని, దీనికోసం ఇప్పటికే కౌంట్ డౌన్ ప్రారంభమైందని బీజేపీ వ్యంగ్యంగా ట్వీట్ చేసింది. ముఖ్యమంత్రి కుర్చీ కోసం కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు 'మ్యూజికల్ చెయిర్' ఆట ఆడుతున్నారని ఎద్దేవా చేసింది. ఈ నెలతో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తికావొస్తోంది.




వివరాలు 2లో..

## అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్లు.. గూగుల్ సంచలన ప్రకటన!



- అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు గూగుల్ శ్రీకారం
- 'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్' పేరుతో కొత్త పరిశోధన కార్యక్రమం
- సౌరశక్తితో పనిచేయనున్న టీపీయూ ఆధారిత శాటిలైట్లు
- 2027 నాటికి రెండు ప్రయోగాత్మక ఉపగ్రహాల ప్రయోగం
- ఏఐ భారీ విద్యుత్ అవసరాలకు ప్రత్యామ్నాయ మార్గం
- భూమిపై వనరుల భారాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**టెక్నాలజీ దిగ్గజం గూగుల్ మరో భారీ ప్రయోగానికి తెరతీ సింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోసం ఏకంగా అం తరిక్షంలోనే డేటా సెంటర్లను నిర్మించేందుకు పరిశోధనలు ప్రారంభించినట్లు సంచలన ప్రకటన చేసింది.

వివరాలు 2లో..

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే టీవీకే పోరు...

### సీఎం అభ్యర్థిగా హీరో విజయ్



- 2026 ఎన్నికలపై విజయ్ పార్టీ కీలక నిర్ణయం
- సీఎం అభ్యర్థిగా దళపతి!
- మహాబలిపురంలో జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం
- డీఎంకే, బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయంటూ విమర్శలు
- మొత్తం 12 కీలక రాజకీయ తీర్మానాలకు ఆమోదం
- ఎన్నికల పొత్తులపై తుది నిర్ణయం విజయ్‌దేనని స్పష్టీకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:**తమిళనాడు రాజకీయా ల్లో గత కొన్ని వారాలుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ 2026 అసెంబ్లీ ఎన్నికల బరిలో ఒంటరిగానే

వివరాలు 2లో..

## వరదలు లేని హైదరాబాద్ హైడ్రాతోనే సాధ్యం..

### హైడ్రాకు మద్దతుగా నగర వాసుల ర్యాలీ




**హైదరాబాద్ పెన్ పవర్:**హైడ్రా పై దుష్ప్రచారాన్ని హైదరాబాద్ ప్రజలు తిప్పి కొడుతున్నారు. హైడ్రాపై తప్పుడు వార్తలకు వ్యతిరేకంగా ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా చేసిన పనులపై నగరంలోని పలు చోట్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. హైడ్రాకు మద్దతుగా ప్లకార్టులు పట్టుకుని హైడ్రా జిందాబాద్..వరదలు లేని నగరం హైడ్రాతోనే సాధ్యమంటూ నినాదాలు చేస్తున్నారు నగర వాసులు.
హైడ్రాపై దుష్ప్రచారం

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# చంద్రబాబు సమిట్ కోసం పరుగులు

ఏపీ సీఎం చంద్రబాబు కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. ఏడుపదుల వయసులో కూడా.. ఆయన కష్టపడుతున్న తీరు అభినందనీయమే. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. ఆయన సతీమణి భువనేశ్వరికి అత్యుత్తమ అవార్డులు వచ్చాయి. ఆ అవార్డుల స్వీకరణకు గాను ఆయన సతీమణితో కలిసి లండన్ వెళ్లారు. అదే సమయాన్ని చంద్రబాబు సద్వినియోగం చేసుకుంటున్నారు. వచ్చే నెలలో విశాఖ వేదికగా జరగనున్న పెట్టుబడుల సదస్సుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను స్వాగతిస్తున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థలను ఆహ్వానిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు గత కొద్దిరోజులుగా చేస్తున్న పెట్టుబడుల ప్రయత్నాలపై ఏపీవ్యాప్తంగా సంతృప్తి కనిపిస్తోంది. ప్రస్తుతం లండన్ పర్యటన కూడా ప్రతిష్టాత్మకంగా మారింది.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతోంది. నాలుగో సారి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించారు. అది మొదలు ఆయన ఈ రాష్ట్రానికి ఏదో చేయాలన్న తలంపుతోనే ఉన్నారు. అందుకు తగ్గట్టుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు పలుమార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారు. దావోస్ లో పెట్టుబడుల సదస్సు మొదలు మొన్నటి సింగపూర్ పర్యటన వరకు ప్రతిదీ రాష్ట్రం కోసమే. అయితే లండన్ పర్యటనలో భాగంగా విశాఖపట్నం ఆహ్వానించాలని భావించారు. ఇంతలోనే ఆయన సతీమణి భువనేశ్వరికి ప్రతిష్టాత్మకంగా రెండు అవార్డులు లభించాయి. ఒకవైపు వ్యక్తిగత పర్యటన సాగిస్తూనే రాష్ట్రానికి పెట్టుబడుల అన్వేషణ కోసం చంద్రబాబు ప్రస్తుతం లండన్ లో బిజీగా ఉన్నారు.

విశాఖలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు పెట్టుబడుల సదస్సు జరగనుంది. దాదాపు పదిలక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొన్ని రకాల ఒప్పందాలు జరిగాయి. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. అమెరికా వెలుపల, ఆసియా ఖండంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దానితోపాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం వచ్చాయి. అయితే పది లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రచారం జరుగుతోంది. అయితే ఉద్యోగాల విషయంలో ఉత్తరాది రాష్ట్రాల వారు కూడా ఉంటారు. కానీ అన్నింటికీ మించి ఈ రాష్ట్రానికి పన్నుల రూపంలో ఆదాయం సమకూర్తుంది. ఆపై మౌలిక వసతుల కల్పనలో భాగంగా రియల్ ఎస్టేట్ కు ఎనలేని ప్రాధాన్యము లభిస్తుంది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఏ సమావేశం జరిగిన ఏపీ గురించి చర్చ జరుగుతోంది. తద్వారా ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తే రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి అదే అవసరం కూడా. చంద్రబాబు ఆశపడుతోంది అదే.

## హర్యానాలో ప్రతీ 8 ఓటర్లలో ఒకరు ఫేక్..

- మొదటి పేజి తరువాయి

లైవ్ ఏర్పాటు చేసి హర్యానా ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించిన వివరాలను ప్రదర్శిస్తూ వివరించారు.హర్యానాలోని ప్రతీ ఎనిమిది మంది ఓటర్లలో ఒకరు ఫేక్ ఓటరేనని రాహుల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మొత్తంగా 12.5 శాతం మంది ఫేక్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. బ్రెజిల్ కు చెందిన మోడల్ ఒకరు హర్యానా ఎన్నికల్లో సీమ, స్వీటీ, సరస్వతి పేరుతో మూడుసార్లు ఓటేసిందని ఆయన చెప్పారు. ఒకే మహిళ, ఒకే ఫొటోతో వేర్వేరు పోలింగ్ బూత్ లలో వంద ఓట్లు వేసిందన్నారు. రాహుల్ గాంధీ సాక్ష్యాలతో పాటుగా ఈ ఆరోపణలు చేశారు.ఓటర్ జాబితాలోని తప్పులను స్క్రీన్ పై ప్రదర్శిస్తూ.. పోలింగ్ సందర్భంగా బూత్ లెవల్ నుంచే అక్రమాలు జరిగాయని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ తలుచుకుంటే ఓటర్ జాబితాలోని ఈ అక్రమాలను కేవలం క్షణాల వ్యవధిలో తొలగించగలదని అన్నారు. అయితే, కేంద్రంలోని బీజేపీకి ఈసీ వంతపాడుతూ అక్రమాలకు కొమ్ముకాస్తోందని రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు.ఓటు హక్కు నమోదుకు హౌస్ నెంబర్ తప్పనిసరి కావడంతో ఇళ్లు లేని నిరుపేదలకు ఇబ్బంది కలుగుతోందని ఈసీ ఓ కొత్త రూల్ తీసుకొచ్చిందని రాహుల్ గుర్తు చేశారు. ఇల్లు లేని నిరుపేదలు ఓటు హక్కు నమోదు సమయంలో ఇంటి నెంబర్ ను 'జీరో' గా పేర్కొనే వెసులుబాటు కల్పించిందని చెప్పారు. అయితే, ఈ విధానం వెనక నిరుపేదలకు ఓటు హక్కు కల్పించాలనే సదుద్దేశం కన్నా అక్రమ ఓటర్లు, ఫేక్ ఓటర్లకు జాబితాలో చోటు కల్పించాలనే దురుద్దేశమే ఉందని రాహుల్ విమర్శించారు.ఎన్నికల జాబితాలో ఇంటి నెంబర్ జీరోగా పేర్కొన్న పలు ఓటర్ల ఇళ్లను తన టీమ్ ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిపిన ఈ పరిశీలనలో సంచలన విషయాలు బయటపడ్డాయని రాహుల్ చెప్పారు. ఇంటి నెంబర్ జీరోగా పేర్కొన్న ఓ నిరుపేద ఇల్లు ఇదేనంటూ స్క్రీన్ పై ఓ భారీ భవంతిని చూపించారు. ఇంత పెద్ద భవనానికి ఇంటి నెంబర్ లేదని, ఈ ఇంటి యజమాని పేరు సహా పలువురు అక్రమార్కులకు ఇదే విధంగా ఓటు హక్కు కల్పించారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే టీవీకే పోరు...

- మొదటి పేజి తరువాయి

దిగనున్నట్లు బుధవారం అధికారికంగా ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకుడైన విజయ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది.మహాబలిపురంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో విజయ్ అధ్యక్షతన జరిగిన పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,000 మందికి పైగా జనరల్ కౌన్సిల్ సభ్యులు, జిల్లా కార్యదర్శులు, ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. సెప్టెంబర్ 27న కరూర్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన 41 మందికి నివాళిగా రెండు నిమిషాల మౌనం పాటించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ విషాద ఘటన తమకు ఒక బాధాకరమైన గుణపాఠం అని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటామని పార్టీ పేర్కొంది.

ఈ సమావేశంలో రాబోయే ఎన్నికలే లక్ష్యంగా పార్టీ రాజకీయ, విధానపరమైన వైఖరిని స్పష్టం చేస్తూ మొత్తం 12 తీర్మానాలను ఆమోదించారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ వల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆరోపించారు.శ్రీలంక నౌకాదళం పదేపదే తమిళ మత్స్యకారులను అరెస్ట్ చేస్తున్నా, రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమిళుల ప్రయోజనాలను కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యాయని టీవీకే విమర్శించింది. తమిళనాడులో శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయని ఆరోపిస్తూ, కోయంబత్తూరు కళాశాల విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనను ఉదాహరణగా చూపింది. మహిళల భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడింది.అదేవిధంగా, ధాన్యం సేకరణలో జాప్యం కారణంగా డెల్టా రైతులు పడుతున్న ఇబ్బందులపై, పంట పొలాల్లోనే మొలకెత్తుతున్న వరిపై ఆందోళన వ్యక్తం చేసింది. చిత్తడి నేలల ఆక్రమణలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించింది. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఇక, ఎన్నికల పొత్తులకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా ఆ అధికారం కేవలం విజయ్‌కు మాత్రమే ఉంటుందని, 2026 ఎన్నికల్లో తమ పార్టీ సొంత కూటమికి నాయకత్వం వహిస్తుందని తీర్మానాల్లో స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, భద్రతా కారణాల దృష్ట్యా సమావేశ వేదిక వద్ద ఏర్పాటు చేసిన పార్టీ బ్యానర్లు, జెండాలను పోలీసులు తొలగించారు.

## వరదలు లేని హైదరాబాద్ హైడ్రాతోనే సాధ్యం..

- మొదటి పేజి తరువాయి

తగదని.. హైడ్రా ప్రజల కోసం పనిచేస్తోందంటూ హెచ్చరిస్తున్నారు ప్రజలు.అంబర్ పేట్ బతుకమ్మకుంటలో హైడ్రాకు మద్దతుగా వాకర్స్ ర్యాలీ నిర్వహించారు. మణికొండలో 15 కాలనీల ప్రజల భారీ ర్యాలీ నిర్వహించారు. వెయ్యి కోట్ల విలువైన పార్కులను కాపాడిన హైడ్రాకు మద్దతుగా ఖాజాగూడ ప్రశాంతి హిల్స్‌లో స్థానికులు మొక్కలు నాటారు. కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో 2000 గజాల పార్కును కాపాడిందని హైడ్రాకు అభినందనలు తెలిపారు. ఉస్మానియా ప్రొఫెసర్స్ కాలనీలో ప్రజావసర భూముల రక్షణకు కృతజ్ఞతలు తెలిపారు స్థానికులు. హైడ్రా జిందాబాద్" అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు.

హైడ్రా లేకపోతే పార్కులు, చెరువులు కాపాడలేం" అంటూ ప్రజలు చెబుతున్నారు. నిరంతర వర్షాల మధ్య వరద ఉధృతిని తగ్గించేందుకు హైడ్రా కృషి చేసిందంటున్నారు. పూడికతీత పనుల వలన నాలాలు సాఫీగా ప్రవహించాయని హైడ్రాను అభినందిస్తున్నారు. పార్కులు, చెరువులు కాపాడిన హైడ్రా ఆరోగ్య రక్షకురాలుగా నిలిచిందని ప్రజలు ప్రశంసిస్తున్నారు. హాఫీజ్ బాబా నగర్‌లో హైడ్రా కూల్చివేతలు జరపలేదని ప్రజలు స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ కూల్చిన స్కూల్ భవనాన్ని హైడ్రాకు ఆపాదించడం సరికాదన్నారు. హైడ్రా రాజకీయాలకు అతీతం .. ప్రజల కోసం మాత్రమే పనిచేస్తుందన్నారు. దశాబ్దాల సమస్యలను గంటల్లో పరిష్కరిస్తోన్న హైడ్రాకు ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. కబ్జాదారుల విధ్వంసం ఆగాలంటే హైడ్రా అవసరమని చెబుతున్నారు నగర వాసులు.

# అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్లు.. గూగుల్ సంచలన ప్రకటన!

- మొదటి పేజి తరువాయి

'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్' పేరుతో ఈ 'మూన్‌షాట్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించింది. భవిష్యత్తులో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించడంలో ఈ ప్రాజెక్ట్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనుందని కంపెనీ భావిస్తోంది.

ఈ ప్రాజెక్టులో భాగంగా, గూగుల్ తన టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్స్ (టీపీయూ)లను అంతరిక్షంలోకి పంపనుంది. సౌరశక్తితో పనిచేసే చిన్నపాటి ఉపగ్రహాల సమూహాన్ని ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఏఐ డేటా సెంటర్లను నడపాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉపగ్రహాలను ఒకదానికొకటి ఫ్రీ-స్పేస్ ఆప్టికల్ లింక్స్ ద్వారా అనుసంధానిస్తారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ అంతరిక్షంలో భారీ డేటా సెంటర్లు రానున్నాయని అంచనా వేసిన కొన్ని వారాలకే గూగుల్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం.ఈ సందర్భంగా గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ.. "మా టీపీయూలు అంతరిక్షంలోకి వెళ్తున్నాయి. క్వాంటం కంప్యూటింగ్, అటానమస్ డ్రైవింగ్ లాంటి మా మూన్‌షాట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో 'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్'ను ప్రారంభించాం. సౌరశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకుని అంతరిక్షంలో ఏఐ వ్యవస్థలను ఎలా నిర్మించవచ్చో అన్వేషిస్తున్నాం" అని తెలిపారు. 2027 ప్రారంభం నాటికి ప్లానెట్ సంస్థ భాగస్వామ్యంతో రెండు ప్రయోగాత్మక ఉపగ్రహాలను ప్రయోగించడమే తమ తదుపరి లక్ష్యమని ఆయన వివరించారు.

### అంతరిక్షంలోనే ఎందుకు?

ఏఐ అల్గారిథమ్‌లకు అపారమైన విద్యుత్ శక్తి అవసరం. భూమిపై ఈ విద్యుత్ అవసరాలు పర్యావరణంపై భారం మోపుతున్నాయి. దీనికి పరిష్కారంగా గూగుల్ అంతరిక్షాన్ని ఎంచుకుంది. భూమి మీద కంటే అంతరిక్షంలోని సరైన కక్ష్యలో ఉండే సోలార్ ప్యానెల్ 8 రెట్లు ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తుంది. దాదాపు నిరంతరాయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు. బ్యాటరీల అవసరం కూడా తగ్గుతుంది. భూమిపై

వనరుల వినియోగాన్ని తగ్గించి, ఏఐ పూర్తి సామర్థ్యాన్ని వాడుకోవాలంటే అంతరిక్షమే సరైన ప్రదేశమని గూగుల్ తన ప్రకటనలో పేర్కొంది.అయితే, ఈ ప్రాజెక్టులో రేడియేషన్, థర్మల్ మేనేజ్‌మెంట్, సిస్టమ్ విశ్వసనీయత వంటి అనేక సాంకేతిక సవాళ్లు ఉన్నాయి. ఇప్పటికే తమ ట్రిలియం-జనరేషన్ టీపీయూలు భూమికి సమీప కక్ష్యలోని రేడియేషన్‌ను తట్టుకోగలవని ప్రయోగాల్లో తేలినట్లు గూగుల్ తెలిపింది. ఈ సవాళ్లను అధిగమించి, భవిష్యత్తులో అంతరిక్ష ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను నిర్మించే దిశగా గూగుల్ తన పరిశోధనలను ముమ్మరం చేస్తోంది.

# ముందు ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అరెస్టుల సంగతి పక్కనపెట్టి, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తమపై అనవసర ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు, 420 హామీలపై చర్చకు సిద్ధమా? కాళేశ్వరం కేసుపై విచారణ జరిపిస్తామని మేం ఎన్నికల్లో హామీ ఇవ్వలేదు. ముందు మీరు ఇచ్చిన హామీల గురించి మాట్లాడండి. ఆ తర్వాత మిగతా విషయాలు చర్చిద్దాం" అని అన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులను సీబీఐ అరెస్ట్ చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నెల 11వ తేదీలోగా వారిద్దరినీ సీబీఐతో అరెస్ట్ చేయించి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు.ఈ ఆరోపణల నేపథ్యంలోనే కిషన్‌రెడ్డి పైవిధంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# రేవంత్ రెడ్డికి మేమెందుకు భయపడతాం!

- మొదటి పేజి తరువాయి

ఇక్కడి నుంచే డబ్బులు వెళుతున్నాయి కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో పోటీ చేసే అన్ని ఎన్నికలకు డబ్బులు తెలంగాణ రాష్ట్రం నుంచే వెళుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయాన్ని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కూడా అంగీకరించారని తెలిపారు. ఈ మేరకు ఆయన సాక్షి టీవీ ఛానల్ ముఖాముఖిలో మాట్లాడుతూ, ఇంత జరుగుతుంటే అమిత్ షా ఏం చేస్తున్నారని నిలదీశారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్నారని విమర్శించారు. రైతు బంధు, పెన్షన్ పెంపుకు, తులం బంగారం ఇవ్వడానికి డబ్బులు లేవని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, కానీ ఢిల్లీకి మాత్రం వేల కోట్ల రూపాయలు పంపిస్తున్నారని ఆరోపించారు.

మహారాష్ట్ర, హర్యానాతో పాటు ఇప్పుడు జరుగుతున్న బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్

ఏ విధంగా పోరాడుతుందో అందరికీ తెలుసని అన్నారు. డబ్బులు ఇక్కడి నుంచే వెళుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి వేలాది కోట్ల రూపాయలను రాహుల్ గాంధీకి ముడుపుల రూపంలో రేవంత్ రెడ్డి పంపిస్తున్నారని, దానికి బీజేపీ సహకారం కూడా ఉందని ఆరోపించారు.

# తెలంగాణ సరిహద్దు సమీపంలో కాల్పుల మోత... ముగ్గురు మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. తెలంగాణ సరిహద్దుకు సమీపంలోని తార్లగూడ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.

వివరాల్లోకి వెళితే... అన్నారం, మరిమల్ల గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందింది. దీంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి.ఈ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను, కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, దీనిపై అధికారికంగా పూర్తి ప్రకటన వెలువడాల్సి ఉంది. బుధవారం సాయంత్రం నాటికి కూడా ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని అధికారులు వెల్లడించారు. "బీజాపూర్ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది, పరిస్థితి సాధారణంగానే ఉంది. ఆపరేషన్‌కు సంబంధించిన కీలక వివరాలను తగిన సమయంలో అందిస్తాం" అని మధ్యాహ్నం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ ఘటనపై స్పందిస్తూ, హతమైన మావోయిస్టులు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పనిచేస్తున్న స్థానిక కమిటీలకు చెందినవారై ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

### ముమ్మరంగా కూంబింగ్

2026 మార్చి నాటికి దేశం నుంచి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇటీవలే ప్రకటించిన నేపథ్యంలో

భద్రతా బలగాలు ఆపరేషన్లను తీవ్రతరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2024 జనవరిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1,785 మందిని అరెస్ట్ చేశారు. వివిధ ఆపరేషన్లలో 477 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకవైపు సైనిక చర్యలు కొనసాగిస్తూనే, మరోవైపు 'ఆత్మసమర్పణ్ ఏవం పునర్వాస్ నీతి 2025', 'నియాద్ నెల్ల నార్ యోజన' వంటి పథకాల ద్వారా లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తూ ప్రభుత్వం ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది.

# రైలు ఢీకొని ఆరుగురు భక్తుల మృతి

ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. చునార్ రైల్వే స్టేషన్‌లో బుధవారం ఉదయం వేగంగా వెళ్తున్న రైలు కిందపడి ఆరుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. కార్తిక పౌర్ణమి పుణ్యస్నానాల కోసం వారణాసికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.చోపాన్ నుంచి ప్రయాగ్‌రాజ్ వెళ్లే ప్యాసింజర్ రైలు (13309) చునార్ స్టేషన్‌లోని 4వ నంబర్ ప్లాట్‌ఫామ్‌పై ఆగింది. ఈ రైలులో వచ్చిన భక్తులు, ఫుట్ ఓవర్‌బ్రిడ్జిని ఉపయోగించకుండా, పట్టాలు దాటి 3వ నంబర్ ప్లాట్‌ఫామ్‌కు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో అదే ట్రాక్‌పై వేగంగా వస్తున్న నేతాజీ ఎక్స్‌ప్రెస్ (కల్కా మెయిల్,12311) వారిని బలంగా ఢీకొట్టింది. ఆ రైలుకు చునార్ స్టేషన్‌లో హాల్ట్ లేదు. దీంతో భక్తులు తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మరణించగా, పలువురి శరీర భాగాలు ఛిద్రమయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్టేషన్‌లో గందరగోళం నెలకొంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారణాసి జోన్ ఏడీజీ పీయూష్ మోర్డియా ఆరుగురు మరణించినట్లు ధృవీకరించారు. ఈ ప్రమాదం కారణంగా చునార్ జంక్షన్‌లో రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని నార్త్ సెంట్రల్ రైల్వే జోన్ అధికారులు తెలిపారు.ఈ దుర్ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సహాయక చర్యలను వేగవంతం చేయాలని, వెంటనే ఘటనా స్థలానికి చేరుకోవాలని సీనియర్ అధికారులను ఆదేశించారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, బాధితుల కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అధికారులు మృతుల వివరాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

## సీఎం కుర్చీ కోసం కర్ణాటకలో కాంగ్రెస్ ఆట.. బీజేపీ వ్యంగ్య పోస్టు

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో తీవ్ర తాత్సారం చేసిన విషయం తెలిసిందే.ముఖ్యమంత్రి పీఠం కోసం సీనియర్ నేతలు సిద్దరామయ్య, డీకే శివకుమార్ లు పట్టుబట్టడం వల్లే ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైందని అప్పట్లో ప్రచారం జరిగింది. దీంతో హైకమాండ్ మధ్యేమార్గంగా చెరో రెండున్నర సంవత్సరాలు సీఎం సీటును పంచుకోవాలంటూ ఇరువురు నేతలకు రాజీ కుదర్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరిగింది. తాజాగా రెండున్నర సంవత్సరాలు పూర్తికావొస్తుండడంతో ఈ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి మార్పు జరగనుందని తాజాగా వార్తలు వెలువడుతున్నాయి. ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి పదవిని డీకే శివకుమార్ కు అప్పగిస్తారని కర్ణాటకకు చెందిన కొంతమంది నేతలు అభిప్రాయపడుతున్నారు.అయితే, సీఎం కుర్చీని వదులుకునేందుకు సిద్దరామయ్య అంగీకరించడంలేదని, పూర్తికాలం తానే పదవిలో కొనసాగుతానని పేచీ పెడుతున్నారని సమాచారం. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో తప్పుకోవాల్సి వస్తే తాను సూచించిన వ్యక్తికే సీఎం కుర్చీ అప్పగించాలని హైకమాండ్ ఎదుట డిమాండ్ పెట్టినట్లు సమాచారం. ఈ వార్తలపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. కర్ణాటకలో ప్రభుత్వ పెద్దలు ప్రజల సమస్యలను పక్కన పెట్టి కుర్చీ కోసం కొట్లాడుతున్నారని తీవ్ర విమర్శలు చేసింది. ముఖ్యమంత్రి పీఠం కోసం కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు మ్యూజికల్ చెయిర్ ఆట ఆడుతున్నారని ఆరోపించింది. ఏఐ సాయంతో ఓ వీడియో తయారు చేసి పార్టీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## తిరుమల లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం

- మొదటి పేజి తరువాయి

అన్న ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. లడ్డూ ప్రసాదంలో కూడా చాలా మార్పులు వచ్చాయి. ప్రసాదాలు పది రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తులు చెబుతున్నారు. తిరుపతి స్థానికులకు నెలకోసారి తొలి మంగళవారం 3వేల మందికి దర్శనం కల్పిస్తున్నాం. తిరుమలలోని కాటేజ్‌లకు గతంలో సొంత పేర్లు పెట్టుకున్నారు. వాటిని తొలగించి దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించాం. మొదటి బోర్డు మీటింగ్‌లోనే అన్యమతస్థులను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాం.. కొందరిని తొలగించాం. ఏఐ సాంకేతికత సాయంతో 2గంటల్లోనే భక్తులకు దర్శనం ఏర్పాటు చేయాలని అనుకున్నాం.. కానీ, ఒక వర్గం ఏఐపై వ్యతిరేకత వ్యక్తం చేసింది. నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో మళ్లీ ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తున్నాం. తిరుమల కొండపై రాజకీయాలు మాట్లాడితే చర్యలు తీసుకోవాలని తీర్మానించాం. టూరిజం ప్యాకేజీలను రద్దు చేసి ఆ టికెట్‌లను సామాన్య భక్తులకు ఇస్తున్నాం.

### తితిదే పరిధిలోని ఆలయాల్లో నిత్యాన్నదానం...

శ్రీనివాస సేతు పేరు బదులుగా తిరుపతి ఫ్లైఓవర్‌కు గరుడ వారధి అని పెట్టాం. కొండని ఆనుకొనివున్న స్థలంలో ముంతాజ్ హోటల్‌కి గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సీఎం చంద్రబాబు సహకారంతో ఆ హోటల్‌ను అక్కడి నుంచి తీసేయించి వేరే చోటికి మార్చాం. తిరుమలలో దాదాపు 1500 దుకాణాలకు ఇష్టా రాజ్యంగా అనుమతులు ఇచ్చారు. వాటన్నింటినీ క్రమబద్ధీకరిస్తున్నాం. బ్రేక్ దర్శనాలు మొన్నటి వరకు 10.30కి ఉండేవి.. ఇప్పుడు వాటిని తిరిగి తెల్లవారుజామున మార్చాం. అలిపిరి టోల్‌గేట్ వద్ద కొత్త సాంకేతికత ఏర్పాటు చేస్తున్నాం. శ్రీవాణి ట్రస్ట్ కింద 5వేల ఆలయాలు నిర్మించాలని తీర్మానించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఆలయాలు, భజన మందిరాలు నిర్మిస్తాం. తితిదేకు 100 ఎలక్ట్రిక్ బస్సులు ఇస్తామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు. వాటిని తిరుపతి, తిరుమల మధ్య నడపాలి అనుకుంటున్నాం. తితిదే పరిధిలో ఉండే ఆలయాల్లో నిత్యాన్నదానం ఏర్పాటు చేయాలని నిర్ణయిం చాం. ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలు రాజధానిలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపాయి. ఒంటిమిట్టలో 100 గదుల వసతి గృహం నిర్మాణం చేయలని నిర్ణయించాం.

### కరీంనగర్, దుబ్బాకలో శ్రీవారి ఆలయాల నిర్మాణం..

వెంకటేశ్వర గోశాల నిర్వహణ మెరుగుపరచడంపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశాం. నివేదిక వచ్చిన తరువాత కార్యాచరణ ఉంటుంది. సిమ్స్ ఆసుపత్రిలో మెడికల్ మాఫియా నడుస్తుంది.. ఆసుపత్రే మెడికల్ షాప్స్ నిర్వహించాలని నిర్ణయించాం. తిరుపతి ఎయిర్‌పోర్టుకు శ్రీవెంకటేశ్వర ఎయిర్ పోర్ట్ అని నామకరణం చేయాలని కోరుతున్నాం. పేరుతో పాటు ఎయిర్ పోర్ట్‌ని ఆలయం సెట్ లాగా ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతి ఎయిర్ పోర్ట్ అంటే వెంకటేశ్వర స్వామి ఆలయం గుర్తు వచ్చేలా తీర్చిదిద్దుతాం. తిరుమలపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. టికెట్ల జారీలో సైబర్ నేరాలకు పాల్పడిన వారిని తొలగించి.. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్‌ని ఏర్పాటు చేశాం. అన్నమయ్య జన్మించిన తాళ్లపాకను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. తితిదే కొనుగోళ్ల విభాగంలో జరిగిన అవకతవకలపై ఏసీబీ విచారణకు ఆదేశించాం. రూ.30 కోట్లతో కరీంనగర్‌లో, రూ.4.5 కోట్లతో దుబ్బాకలో శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నాం" అని బీఆర్ నాయుడు తెలిపారు.

## పరిగిలో 3 వేల కోట్లతో అభివృద్ధి పనులు.. త్వరలో ఫోర్ లైన్ రోడ్డు పూర్తి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

వికారాబాద్ జిల్లా పరిగిలో 400 కేవీ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా.. 8 కోట్ల విలువైన వ్యవసాయ పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన.. ప్రజలకు సుపరిపాలన కోసం సోనియా తెలంగాణ ఇస్తే..బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని ఫైర్ అయ్యారు. ఈ ప్రాంత అభివృద్ధికి, రోడ్ల నిర్మాణానికి బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. 33కేవీ 9 సబ్ స్టేషన్లు పరిగికి వస్తున్నాయని తెలిపారు. కరెంట్ అంటేనే కాంగ్రెస్ .. కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని అన్నారు భట్టి. పరిగిలో 3 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. త్వరలో ఫోర్ లైన్ రోడ్డు పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వికారాబాద్ లో 67 శాతం ప్రజలు ఉచిత విద్యుత్ ను పొందుతున్నారని చెప్పారు. . చేవేళ్ల రోడ్డు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు భట్టి.

# సంక్షేమ పథకాల పై ప్రజల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పించాలి.

◆ ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య



**ఏలూరు నవంబర్ 5 పెన్ పవర్** :ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని పాత్రికేయులకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య పిలుపు నిచ్చారు.పీఐబీ విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో పాత్రికేయులకు వార్తాలాప్ కార్యక్రమంలో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన పురోగతిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పాత్రికేయులకు పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) – విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించిన వార్తాలాప్ కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయుల్ని ఉద్దేశించి ప్రసంగి స్తూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పించాలని, అప్పుడే ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకొని పురోగతిని సాధించగలుగుతారని అన్నారు. ఇది వికసిత భారత్ లక్ష్యానికి తోడ్పడుతుందని, ఇందుకోసం పాత్రికేయులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రాచుర్యం కోసం పీఐబీ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. భారత ప్రభుత్వం, మీడియా సంస్థలకు మధ్య పీఐబీ నమ్మకమైన వారధిగా నిలుస్తుందని పీఐబీ-విజయవాడ డైరెక్టర్ జీ.సురేష్ కుమార్ అన్నారు. మీడియా సంస్థలు సంచలనాత్మక వార్తలను అందజేయడమే కాకుండా ప్రజోపయోగ, అవగాహనాత్మక కథనాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. విశ్వసనీయమైన, వాస్తవాధారిత వార్తల్ని ప్రజలకు చేరువ చేసేందుకు పాత్రికేయులంతా కృషి చేయాలన్నారు. మీడియా ద్వారా పాత్రికేయులు ప్రజా సమస్యల్ని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు.మీడియా రంగంలో చోటు చేసుకున్న ఆధునిక సమకాలీన మార్పులు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఫేక్ న్యూస్ కు సంబంధించిన పరిష్కార మార్గాలపై పాత్రికేయులకు రాష్ట్ర సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖలో డిప్యూటేషన్ లో ఉన్న నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం ప్రొఫెసర్ శ్రీమతి అనిత అవగాహన కల్పించారు. ప్రస్తుత సామాజిక మాధ్యమ ప్రపంచంలో మీడియా పాత్ర రోజురోజుకు అనేక మార్పులకు లోనవుతుందన్నారు. విస్తృతంగా ప్రజలకు చేరుతున్న సమాచారంలో వాస్తవాలు నిర్ధరించుకోవడం కష్టంగా మారిందన్నారు. ఈ సమయంలో పాత్రికేయులే విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే బాధ్యతల్ని చేపట్టాలని, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని కోరారు.నామమాత్రపు ప్రీమియంతోనే దేశ పౌరులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల జీవిత బీమాలు, ప్రజల జీవన ప్రమాణాల్ని పెంపొందించేందుకు అందిస్తున్న రుణ పథకాల గురించి యూనియన్ బ్యాంక్ జిల్లా లీడ్ మేనేజర్ డి. నీలాద్రి, పాత్రికేయులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ముద్ర యోజన, పీఎంఈజీపీ వంటి పథకాలపై అవగాహన, ప్రయోజనాలు, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలను వివరించారు. ఈ సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యానవన పంటల సాగులో, పామాయిల్, కోకో, కొబ్బరి దిగుబడిలో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని,జిల్లా ఉద్యాన శాఖ అధికారి సజా నాయక్ తెలిపారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు, వాటి సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలు, లాభాల్ని పాత్రికేయులే రైతులకు చేరవేయాలన్నారు.ప్రజల ఆరోగ్య రికార్డుల్ని డిజిటల్ పద్ధతిలో భద్రపరిచి, అత్యవసర సమయాల్లో సులువుగా,కచ్చితమైన వైద్య సహాయం అందించేందుకు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (యెబిహెచ్ ఏ) గురించి డాక్టర్ భార్గవి, చీఫ్ అసిస్టెంట్ సర్జన్(సిఏఎస్) వివరించారు. ఇందులో నమోదు చేసుకునే ప్రక్రియ, ప్రయోజనాల గురించి, గర్భిణీ స్త్రీలకు, గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు వైద్య సదుపాయాల పరంగా అందజేస్తున్న సౌకర్యాలు, సదుపాయాల గురించి వివరించారు.మహిళల భద్రత, సంరక్షణ కొరకు ప్రభుత్వం తీసుకొచ్చిన విధి విధానాలు, వీటిని అనుసరించి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో నెలకొల్పాల్సిన వ్యవస్థలు గురించి పాత్రికేయులకు ఐసీడీసీ నోడల్ ఆఫీసర్ (ఉమెన్ అండ్ చైల్డ్) తులసి తెలియజేశారు. జిల్లాలో వర్కింగ్ వుమెన్స్ కోసం నిర్వహిస్తున్న వసతి గృహాలు, బాలబాలికల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్ల గురించి ప్రజలకు తెలియజేయాలని, తద్వారా అవసరమైన వారికి ఉపయోగపడేలా పాత్రికేయులు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో సీబీసీ సహాయ సంచాలకులు ఆర్, రమేష్ చంద్ర, పీఐబీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

◆ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ






**వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 5:** ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ అన్నారు.
సీఐటీయూ నాల్గవ మండల మహాసభ చవిటి దిబ్బల పంచాయతీ తోటకూరపాలెంలో బేబీ రాణి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకురాలు కే బుల్లెమ్మ జెండాను ఆవిష్కరించారు. మండల మహాసభ నిర్వహించిన నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మండల కన్వీనర్ గా కే శాంతి రాజు, కో కన్వీనర్ గా బేబీ రాణి, మరో 25 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన మహాసభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడంలో విఫలమయ్యా యని ఆరోపించారు. స్కీమ్ వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని న్యాయస్థానాలు చెబుతున్న వాటిని అమలు చేయకుండా పని గంటలు పెంచుతూ కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయించుకుని శ్రమను దోచుకుని బడా పెట్టుబడిదారులకు ధారా దత్తం చేస్తున్నాయని ఆరోపించారు. మరో ప్రక్క నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు అయ్యేవరకు పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వీరలక్ష్మి, వరుణ్, రామలక్ష్మి,పండమ్మ,కన్నయ్యమ్మ, అంగన్వాడి, ఆశ వర్కర్స్,వెలుగు యానిమేటర్స్, మధ్యాహ్నం భోజనం కార్మికులు,స్కూలు శానిటేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణలో ప్రసాద వితరణ చేసిన పాలచర్ల నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 5:** అన్నవరం సత్యదేవుని గిరి ప్రదక్షిణలో భక్తులకు జగ్గంపేటకు చెందిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి మజ్జిగ, పులిహోర, బిస్కెట్స్, రవ్వ కేసరి, కూల్ డ్రింక్స్, వాటర్ ప్యాకెట్ వంటి తినుబండారాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ సత్యదేవుడు కృపాకటాక్షాలతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని, ఎవరికి ఎటువంటి రుగ్మతలు లేకుండా ఆ భగవంతుడు ఆశీస్సులు కరుణాకటాక్షాలు లభించాలన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో ప్రతి సంవత్సరం గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలు, మంచినీళ్లు, కూల్ డ్రింక్స్, మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

# గోగుంట గ్రామంలో సూపర్ శానిటేషన్ కార్యక్రమం



**ఏలూరు నవంబర్ 5 పెన్ పవర్ :** ఇటీవల వచ్చిన మెందా దాతుఫాన్ వల్ల దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం గోగుంట గ్రామంలో పారిశుధ్యం క్షీణించకుండా గ్రామంలో సూపర్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి కోటా పార్వతి తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డులలో డ్రైన్ లను పరిశుభ్రపరచి, కాలువల్లో సిల్ట్, రోడ్లపై చెత్తాచెదారాలను తొలగించి యార్డ్ కు తరలించినట్లు తెలిపారు. అనంతరం దోమలు, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా రసాయనాలు వెదజల్లినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జంబూపట్నం అగ్ని ప్రమాద బాధితులకు కంబాల చేయూత..



◆ పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం..

**కోరుకొండ,పెన్ పవర్,నవంబర్ 5:** కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. గ్రామానికి చెందిన కొడిప్రోలు శ్రీనివాసరావు, శ్రీమతి మంగ ఇంటి వద్ద చిన్న హోటల్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. ప్రమాదవశాస్తు గ్యాస్ సిలిండర్ పేలి పెంకుటిల్లు ధ్వంసం అవి, ఇంట్లో సామాన్లు కాలిపోయాయి. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కంబాల శ్రీనివాసరావుకి తెలపగా, ఆయన అందుబాటులో లేనప్పటికీ తక్షణమే స్పందించి వారికి నిత్యవసర వస్తువులు, సామాన్లు కొనుగోలు కోసం పదివేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అ నగదును రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, ప్రగాఢ ప్రభ, స్థానిక నాయకులు బాధితులు వద్దకు వెళ్లి నగదును అందజేసి, వారిని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

# తుఫాను బాధితులు అందరికీ నిత్యావసర సరుకులు పంపిణీ



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్,నవంబర్ 05.** మీనవల్లూరు గ్రామంలో తుఫాను బాధితులకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు బాధితులు అందరికీ ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా న్యాయం చేసామని పెంటపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు పుల్లా బాబి అన్నారు. పెంటపాడు మండలం మీనవల్లూరు గ్రామంలో తుఫాను బాధితులు 135 మందికి నిత్యవసర వస్తువులను బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తుఫాను బాధితుల కు న్యాయం చేసేందుకు జిల్లా కలెక్టర్ తదితర ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. చేనేత కార్మికులకు గృహాలను కూడా మంజూరు చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సమస్య లను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి మధులత, ఇమ్మంది శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏలూరులో ఏ.పి. వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

◆ బదిరుల పాఠశాలకు మిల్లు బాబు రూ. 50వేలు విరాళం



**ఏలూరు నవంబర్ 5 పెన్ పవర్ :** ఏ.పి. వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 19వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం ఏలూరు స్థానిక దొండపాడు బదిరుల పాఠశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దెందులూరు నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు మిల్లు బాబు,బదిరుల పాఠశాల సహాయార్థం రూ. 50వేలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆహ్వానితులు మాట్లాడుతూ యూనియన్ కు వార్షికోత్సవ శుభాకాంక్షలు,తెలియజేశారు.

# బిజెపి కమలేష్ జైన్ ఆధ్వర్యంలో ఇంటింటా స్వదేశీ నినాదం





**రాజమహేంద్రవరం,నవంబర్ 5 పెన్ పవర్** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు. బిజెపి 5 వ మండల అధ్యక్షులు కమలేష్ జైన్ ఆధ్వర్యంలో ఓకల్ ఫర్ లోకల్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా స్వదేశీ నినాదంతో ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువులు వినియోగాన్ని ప్రోత్స హించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా పరిమి రాధా కొఇంచార్జ్ గా వీరా వీరాంజనేయులు వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బూర రామచంద్ర రావు ,కురగంటి సతీష్ ,లలిత్ జైన్ ,పిల్లాడి రుద్రయ్య, కే లక్ష్మి, రుక్కు ,పి పవన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భయపెడుతున్న రోడ్డు ప్రమాదాలు



**హైదరాబాద్, నవంబర్ 5 పెన్ పవర్:** వరుస రోడ్డు ప్రమాదాలు ప్రయాణికులను హడలెత్తిస్తున్నాయి. కొన్ని నెలల కిందట వరుస రైళ్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఆ తరువాత విమాన ప్రమాదాల వంతు అయింది. తాజాగా ప్రైవేట్ ట్రావెల్స్, ఆర్టీసీబస్సులు వరుస రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇటీవల కర్నూలు జిల్లాలో వి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 20 మంది వరకు చనిపోయారు. తెలంగాణలో రంగారెడ్డి జిల్లాలో టిప్పర్ లారీ ఆర్టీసీ బస్సునుఢీకొన్న ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఏపీలో, తెలంగాణలో పలు చోట్ల మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయిఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ – బెంగళూరు జాతీయ రహదారిపై జబ్బార్ ట్రావెల్స్‌కు చెందిన ఓ బస్సు, ఐచర్ వాహనాన్ని ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. అనంతపురం జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, చెన్నేకొత్తపల్లి మండలం,దామాజిపల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టారుకరీంనగర్ జిల్లాలో ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ ఢీకున్నాయి. తిమ్మాపూర్ మండలం రేణికుంట బ్రిడ్జి వద్ద మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్నట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. 15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.ఏలూరు జిల్లాలో సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. లింగపాలెం మండలం జూబ్లీనగర్ దగ్గర భారతి ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. లింగపాలెం శివారు జూబ్లీ నగర్ టర్నింగ్లో భారతి ట్రావెల్ బస్సు కంట్రోల్ కోల్పోవడంతో ఒక్కసారిగా బోల్తాపడినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో పది మందివరకు గాయపడ్డారు. ఆ సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులున్నారు. ధర్మాజీగూడెం ఎస్ఐవెంకన్న ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బోల్తా పడిన బస్సును క్రేన్ సహాయంతో పక్కకు జరిపి ట్రాఫిక్ క్లియర్ చేశారు. నల్గొండ జిల్లాలో అద్దంకి, నార్కట్ పల్లి హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక వైపు నుంచి ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న నలుగురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 45 మంది వరకు ఉన్నారనిసమాచారం.

## ఇంద్రకీలాద్రి లో శోభాయమానంగా పౌర్ణమి గిరి ప్రదక్షిణ

**విజయవాడ: పెన్ పవర్:** ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారి పౌర్ణమి గిరి ప్రదక్షిణ కార్తీక పౌర్ణమి బుధవారం వేకువజామున అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారి గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందు ఆలయ కార్యనిర్వహణాధికారి(ఈవో) వి.కె. శీనానాయక్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, దృష్టి దోష నివారణకు గుమ్మడికాయను కొట్టారు. గిరి ప్రదక్షిణలో అశేష భక్తజనం ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈవో శీనా నాయక్, ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ, ముఖ్య అతిథులు శ్రీనివాస్ శాస్త్రి తో కలసి భక్తులతో శ్రీ అమ్మవారి గిరిప్రదక్షిణకు పాదయాత్రగా ముందుకు సాగారు.వేకువజామునే వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కనుల పండువగా జరిగిన ఈ దృశ్యాన్ని తిలకించిన భక్తులు ఆనందంలో మునిగిపోయారు. పౌర్ణమి గిరి ప్రదక్షిణ విజయవంతంగా ముగిసింది.కార్తీక పౌర్ణమి రోజున ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వల్ల కోరికలు నెరవేరి, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. గిరి ప్రదక్షిణ సాంప్రదాయాన్ని అనుసరించి వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు పొందుతారు

## కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తాకిడి

**మేడ్చల్: పెన్ పవర్:** కీసర గుట్టలో ప్రసిద్ధిగాంచిన దేవాలయం,స్వయంభూ గా వెలిసిన శ్రీ భవాని శివదుర్గ సమేత శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయానికి వేకువజామునే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆ పరమ శివుడిని భక్తులుదర్శించుకుని,స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయం వెలుపల కొలువైన శివలింగాలకు మహిళలు పాలాభిషేకం చేసారు. ఆలయంలో మహిళలు కుటుంబ సమేతంగా కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కలుచెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ,కార్యనిర్వహణ అధికారి కట్టసుధాకర్ రెడ్డి తెలిపారు

## ప్రేమపెళ్లి ఇష్టం లేక కూతుర్ని కిడ్నాప్ చేసే యత్నం... పోలీసులకు ఫిర్యాదు చేసిన కూతురు..



**జగిత్యాల: పెన్ పవర్:**జిల్లాలో ప్రేమ పెళ్లి చేసుకున్న కూతురును పేరెంట్స్ కిడ్నాప్ యత్నం కలకలం సృష్టించింది. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ కు చెందిన తమ్మిశెట్టి ప్రియాంక, జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లికి చెందిన మర్రి రాకేష్ లు గత ఆరు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. కులాలు వేరు కావడంతో ప్రేమ పెళ్ళికి ప్రియాంక తల్లిదండ్రులు నిరాకరించారు. దీంతో ప్రేమికులు జులై 27న కులాంతర వివాహం చేసుకున్నారు. కూతురు ప్రేమ పెళ్లి ఇష్టం లేని ప్రియాంక తల్లిదండ్రులు ప్రియాంక రాకేష్ లను విడదీసేందుకు విఫల ప్రయత్నాలు కొనసాగించారు. కానీ ప్రియాంక రాకేష్ వైపు బలంగా నిలబడడంతో ఏమీ చేయలేకపోయారు. ప్రియాంక ప్రస్తుతం గర్భం దాల్చడంతో కూతురు బాగోగులను పట్టించుకున్నట్లు పేరెంట్స్ నటించి ఆసుపత్రి అని తీసుకెళ్లి కిడ్నాప్ యత్నించినట్లు ప్రియాంక పోలీసులకు ఫిర్యాదు చేసింది. పేరెంట్స్ తో పాటు బంధువుల నుంచి తనకు ప్రాణభయం ఉందని న్యాయం చేయాలని వేడుకుంది. పోలీసులు ప్రేమ జంటతో పాటు పేరెంట్స్ ని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి విచారణ చేపట్టారు.

## కుక్క దాడిలో బాలుడికి గాయాలు

**నిర్మల్: పెన్ పవర్:**నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని హజ్గల్ గ్రామంలో ఓ కుక్క దాడిలో రుద్రాన్స్ అనే బాలుడు గాయపడ్డాడు. మంగళవారం సాయంత్రం పాఠశాలలకు నుండి ఇంటికి వచ్చిన బాలుడు తమ ఇంటి సమీపంలో ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో కుక్క ఒక్కసారిగా రుద్రాన్స్ పై దాడి చేయగా అరుపులు వేశాడు. ఇది గమనించిన స్థానికులు కుక్కను తరిమివేయడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. బాలుడిని కుటుంబీకులు భైంసా ఏరియా హాస్పిటల్ కు తీసుకొచ్చి చికిత్సలు చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కుక్కల భారి నుండి తమను కాపాడాలని అధికారులను కోరుతున్నారు..

## కార్తీక పౌర్ణమి సముద్ర స్నానం శుభప్రదం

**మచిలీపట్నం పెన్ పవర్:**కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ భక్తులతో పోటెత్తింది. వేకువజామ నుండి భక్తులు పెద్ద ఎత్తున పవిత్ర పుణ్య స్నానం ఆచరించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్థానం ఆచరించి పూజలు చేశారు. వేద పండితులతోసముద్ర హారతి కార్యక్రమం నిర్వహించారు.సముద్రంలో స్థానం చేసే భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గజతగాళ్లు పడవలను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పవిత్రమైనటువంటి మాసం కార్తీక మాసమని పౌర్ణమికి ఒక ప్రత్యేకత ఉందన్నారు ఈ సందర్భంగా మన ఆచారాలు సంస్కృతిని పెంపొందించే విధంగా ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### రోడ్ల దుస్థితి పై ప్రజల ఆగ్రహం

**చేవెళ్ల: పెన్ పవర్:**చేవెళ్ల బస్సు ప్రమాదం జరిగిన తర్వాత వికారాబాద్ జిల్లాలో అధికారుల పాలకులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు ప్రజా ఆగ్రహానికి గురి అవుతున్నారు. పెద్దేముల్ మండలం బుద్దారం గ్రామస్థులు ధర్నాకు దిగారు. తాండూర్ –సంగారెడ్డి రోడ్డు కు మరమ్మతులు చేయాలని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

## శ్రీకాళహస్తి పరిధిలో లభించిన 20 ఎర్రచందనం దుంగలు

## తొమ్మిది మంది స్మగ్లర్లు అరెస్ట్

**తిరుపతి పెన్ పవర్: :**తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి అటవీ పరిధిలో 20ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, 9మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి కార్యాచరణ మేరకుటాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఏఆర్ఎస్ఐ ఎన్. ఈశ్వర రెడ్డి టీమ్ శ్రీకాళహస్తి అటవీ పరిధిలో కూంబింగ్ చేపట్టింది. వీరుబుధవారం తెల్లవారుజామున రాగిగుంట సెక్షన్, తీర్థాలపాల కోనకు చేరుకున్నారు. అక్కడ కొంతమంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని సమీపించడంతో పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. వెంబడించిన టాస్క్ ఫోర్స్ టీమ్ చుట్టుముట్టి 9మందిని పట్టుకున్నారు. చుట్టుపక్కల పరిశీలించగా 20 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిలో ఇద్దరు తిరుపతి జిల్లాకు చెందిన వారు కాగా, ఏడుగురుతమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు. వీరిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ శ్రీనివాసరెడ్డి, ఏసీఎఫ్ జె శ్రీనివాస్ వీరిని విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## ఎంపి కొండాకు షార్ట్ టర్మ్ మెమరీ లాస్ వుంది

**హైదరాబాద్: పెన్ పవర్:** బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి షార్ట్ టర్మ్ మెమోరీ లాస్ ఉందని అనిపిస్తుందని బీఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి అన్నారు. ఆయన ఎప్పుడు ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం అవ్వట్లేదు. ఆసుపత్రిలో 20మంది చనిపోయి పడి ఉంటే.. ఏడుస్తున్న కుటుంబసభ్యులు ముందు మనసున్న వ్యక్తి రాజకీయాలు మాట్లాడుతారా? బుద్ధి ఉన్న వాడు ఎవరన్న బాధలో ఉన్న కుటుంబాల ముందు బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు రోడ్డులుమరమ్మతులు చేయలేదని మాట్లాడుతారా? 10 సంవత్సరాలలో 5 ఏండ్లు బీజేపీ నుండి నువ్వే కదా అక్కడ ఎంపీగా ఉంది.. అది ఏమో నేషనల్ హైవేస్. ఈ రెండు సంవత్సరాలు అధికారంలో ఏ పార్టీ ఉంది.....?ముఖ్యమంత్రి ని అడగాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఎందుకు అనిపించలేదని ప్రశ్నించారు.

## భద్రాద్రి గోదావరిలో భక్తుల పుణ్య స్నానాలు

**భద్రాచలం:హైదరాబాద్ పెన్ పవర్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారు జాము నుంచే భక్తులు పవిత్ర పుణ్య గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, దీపాలు వెలిగించి, సమీప శివాలయాల్లో 365 ఒత్తులు వెలిగించి ప్రత్యేక పూజలునిర్వహించారు.కార్తీక పౌర్ణమి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది లో దీపాలు వెలిగించి, నది ఒడ్డున దీపారాధన చేశారు.అనంతరం శివాలయాల్లో అభిషేకాలు,పూజలునిర్వహించారు. కార్తీకమాసంలో ఉపవాస దీక్షలు చేసి,గోదావరి నది స్నానాలు ఆచరించి,దీపారాధన చేస్తే తాము తెలిసీ తెలియక చేసిన తప్పులు తొలగించి,ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తులవిశ్వాసం.ఈ మాసంలో గోదావరి నది లో 365 వొత్తులు వెలిగించి, దీపారాధన చేస్తే పుణ్యఫలాలు సిద్ధిస్తాయని కూడా భక్తుల నమ్మకం.కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు భక్తులకు ఎంతోప్రీతికరమైనవి.

## ఏఐ ఒక్క సాధనం కాదు అది భవిష్యత్తును నిర్మించే శక్తి





**హైదరాబాద్ పెన్ పవర్:** నవంబర్ 5 ది ఆపోలో యూనివర్శిటీలో యునిసెఫ్, స్కిల్ రూట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన "ఉచిత కృత్రిమ మేధస్సు %-% చాట్‌జిపిటి శిక్షణా కార్యక్రమం" బుధవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈశిక్షణా తరగతులను వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డా. వినోద్ భట్ మాట్లాడుతూ "కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇప్పుడు ప్రతి రంగంలో విస్తరిస్తోంది. విద్యార్థులుదీనికి అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. ఏఐ కేవలం ఇంజనీరింగ్ విభాగానికి మాత్రమే పరిమితం కాకుండా, వైద్య రంగం సహా అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. భవిష్యత్తులో ప్రతి రంగంలోనూఏఐ ప్రాధాన్యం మరింతగా పెరుగుతుంది. ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు, గ్లోబల్ స్థాయిలో పోటీకి సిద్ధం కావడంలో కూడా ఎంతో సహాయపడతాయి" అని తెలిపారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ డా. డి. జగదీశన్ మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల ప్రత్యక్ష బోధన శిక్షణ కార్యక్రమంలో, వివిధ పరిశ్రమల నుండి వచ్చిన ఆరుగురు నిపుణులు విద్యార్థులకుకృత్రిమ మేధస్సు (ఏఐ), జనరేటివ్ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు కృత్రిమ మేధస్సు యొక్క మూల సూత్రాలు, దాని పారిశ్రామిక వినియోగాలు, భవిష్యత్తు

ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన పొందనున్నారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు యునిసెఫ్ ధృవపత్రాలు అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో స్కిల్ రూట్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ భూపతి, ఫ్యాకల్టీకో-ఆర్డినేటర్లు ప్రొఫెసర్ మురళీకృష్ణ, డా. సుదీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఖాతాదారులు, దేశానికి ఆర్థిక పెట్టుబడిదారులు

## షహబుద్దిన్.. సింగల్ విండో చైర్మన్

**హైదరాబాద్ పెన్ పవర్: ఆత్మకూరు:**నంద్యాల జిల్లా, ఆత్మకూరు మండలం పి ఏ సి ఎస్ కార్యాలయం నందు ,4 నవంబర్ 25న నాబార్డ్ వారి సౌజన్యంతో ,ఎఫ్ఐఎఫ్ వారి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు . సింగల్ విండో చైర్మన్ మాట్లాడుతూ ,రైతులసహకారము సమైక్య గ్రూపులతో ఎంతో అభివృద్ధి చెందొచ్చని, సొసైటీ లోన్లతోపాటు ,బ్యాంకులో ఉన్న లోన్లను పొందాలంటే, సిబిల్ స్కోరు చాలా ముఖ్యమని తెలిపారు .పాల్గొన్న నాయకులు మాట్లాడితే ఖాతాదారులుమరియు వినియోగదారులు, ఈ దేశానికి పట్టుకొమ్మలని ,వారి క్షేమమే దేశానికి ఆర్థిక సంపదని గుర్తు చేశారు. రిసోర్స్ పర్సన్ కొమ్ము పాలెం శ్రీనివాస్ మాట్లాడుతూ,( నాబార్డ్ నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్

రూరల్ డెవలప్మెంట్) సమస్థ ఇది., భారతదేశంలోనే రైతుల మరియు గ్రామీణ అభివృద్ధి కోసం ఎంతో ముఖ్యమైన సౌకర్యాలు సేవలు అందిస్తున్న సమస్థ. రైతులకు ఉత్పారక మరియు ప్రాసెసింగ్ అవసరాల కోసంరాయితీలే రేట్లకు రుణాలు ఆర్థిక సాయం కల్పిస్తుంది వ్యవసాయ మౌలిక సదుపాయాల ,అభివృద్ధి నీటిపారుదల వ్యవసాయ పనుల కోసం నిధులు అందిస్తుంది .రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్ పి ఓ ఎస్ ) రైతులకు

ఆధునిక వ్యవసాయ సాంకేతికత అవగాహన కార్యక్రమాన్ని శిక్షణ నిర్వహిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం దీర్ఘకాలిక రుణాలు ఇన్నోవేషన్ ఫండ్స్ అవకాశం కల్పిస్తుంది ,ప్రధానంగాఖాతాదారులు ,పంట బీమా ,పశువుల భీమా ,యాక్సిడెంట్ పాలసీ ,బ్యాంకులో వివిధ లోన్లు ఉపయోగించుకోవాలని తెలిపారు .ప్రతి ఇన్సూరెన్స్ కు రెన్యువల్ అనేది చాలా ప్రాముఖ్యమైనది, ఒక రైతు లోన్ పొందాలంటే

,ఒకటి సి బిల్ స్కోర్ రెండు కోలేటరల్ తనక మార్ట్ గేజ్ ద్వారా రుణాలు ఈజీ మార్గంలో పొందవచ్చు ! అటల్ యోజన స్కీం ద్వారా రెండు విధాలుగా పింఛన్ అందుకోవచ్చు ఒకటి ప్రభుత్వం తరఫున ,రెండు నీ సొంతడబ్బుతో బ్యాంకు ద్వారా పొందొచ్చు చిన్న కారు మధ్య కారు రైతులకు ఎంతో ఉపయోగకరంగా గ్రామీణ ప్రాంతంలో నాబార్డ్ సంస్థ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో J.వేణుగోపాల్ టౌన్ ప్రెసిడెంట్,పి.మల్లికార్జున రెడ్డి విఆర్ఎస్పి ప్రాజెక్టు చైర్మన్ , వెంకటాపురం సర్పంచ్ రాజారెడ్డి,ఆర్. రవీంద్రబాబు మండల ఇంచార్జ్ , కలిముల్లా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ,ఏ నాగేశ్వరరావు సొసైటీ సీఈఓ ,ఏ .రమేష్ ,ఎం. ప్రవీణ్

కుమార్ పిఎసిఎస్ డైరెక్టర్ ,.కేడీసీసీ సహకార బ్యాంకు మేనేజర్ ఎస్. ఎం. రసూల్ , B.ముర్తాజా, అష్రఫ్ అలీ రైతు సంఘం ప్రెసిడెంట్, మరియు రిసోర్స్ పర్సన్ కొమ్ము పాలెం శ్రీనివాస్,. ఎస్ ఆర్ ఈ డి ఆర్గనైజర్ అమర్‌పాల్గొన్నారుజి

# టీపీసీసీ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా కాచే శశిభూషణ్

**మంథని: పెన్ పవర్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కోఆర్డినేషన్ సభ్యుడిగా మంథని పట్టణానికి చెందిన శశి భూషణ్ కాచే ను నియమిస్తూ టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమీటీ ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమీటీని అఖిల భారత కాంగ్రేస్ కమీటి తెలంగాణ ఇన్చార్జి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటరాజ్ అనుమతితో 13 సభ్యులతో పిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ నియామకపు ఉత్తర్వు జారీ చేసారు. ఈ కమీటీలో మరోసారి కాచేశశిభూషణ్ కు చోటు దక్కింది. ఈ సందర్భంగా కాచే మాట్లాడుతూ మరోసారి ఈ కమిటీలు నా పేరు సిఫార్సు చేసిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, ఛైర్మన్ పి. రాజేష్ కుమార్, నియమించిన పిసిసి అధ్యక్షులు బి.మహేశ్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. కాచే శశిభూషణ్ నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షణ వ్యక్తం చేశారు.

# క్లైమాక్స్‌కి చేరిన బిహార్ పోల్‌సీన్..

## ఎక్కడ చూసిన కుప్పలు తెప్పలుగా..

**పాట్నా, నవంబర్ 5, పెన్ పవర్:** బిహార్ పోల్‌సీన్ క్లయిమాక్స్‌కి దగ్గరపడ్డంతో ప్రలోభాల పంపిణీ కూడా వేగం పుంజుకుంది. వస్తువులు, మద్యం, నగదుతో ఆగకుండా మాదకద్రవ్యాలు కూడా పంపిణీ చేస్తున్నారన్న వార్తలు రావడంతో ఎన్నికల సంఘంఅప్రమత్తమైంది. ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ కొరడా ఝుళిపిస్తోంది. వీటి విలువ దాదాపు 108 కోట్లు ఉంటుందని ఎన్నికల సంఘం ప్రకటించింది.క్లైమాక్స్‌కి చేరిన బిహార్ పోల్‌సీన్.. ఎక్కడ చూసిన కుప్పలు తెప్పలుగా..అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచీ బిహార్‌లో తాయిలాల జాతర షురూ అయింది. మేనిఫెస్టోల రూపంలో అధిష్టానాలు ప్రకటించేవరాల కంటే, చాటుమాటుగా గల్లీల్లో జరిగే పంపిణీలే ఎక్కువయ్యాయి. స్పెషల్ పికెట్‌లు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తూ, ప్రలోభాలకు చెక్ పెట్టే ప్రయత్నం చేసినా ఓటర్లను లోబర్చుకునే తంతు ఆగడం లేదు. బిహార్ సహాఉపఎన్నికలు జరిగే అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటివరకూ 108 కోట్లు సీజ్ చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 9.62 కోట్ల నగదు, 42.14 కోట్ల విలువైన మద్యం, 5.8 కోట్ల ఆభరణాలు, 26 కోట్ల విలువైన మిగతా సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు అధికారులు.పదేళ్లుగా బిహార్‌లో మద్యపాన నిషేధం అమలవుతున్నప్పటికీ, ఓటర్లను ప్రలోభపెట్టడానికి పొరుగురాష్ట్రాల నుంచి లిక్కర్ తరలిస్తున్నాయి పొలిటికల్‌పార్టీలు. విచిత్రం ఏంటంటే 24.61 కోట్ల విలువైన డ్రగ్స్ కూడా పట్టుబడ్డాయి. %జ%-విజిల్ యాప్‌ని ఉపయోగించి ఉల్లంఘనలపై ఎవరైనా నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఇలా వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది ఈసీ. బీహార్ అంతటా 824 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేసి, ఎక్కడికక్కడ ఆకస్మిక తనిఖీలు చేయిస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం.ఇండీ, ఎన్‌డీఏ కూటములమధ్య ప్రతిష్టాత్మకంగా మారింది బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోరు. ఈనెల ఆరున, 11న రెండుదశలుగా పోలింగ్ జరిగే బిహార్ ఎన్నికల్లో 14న ఫలితాలొస్తాయి. బిహార్‌లో అవినీతి రహితంగా ఎన్నికలు నిర్వహించాలని ఎక్సైజ్, ఐటీ, కస్టమ్స్, రెవెన్యూ, ఈడీ విభాగాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది ఈసీ. హింస విషయంలో కూడా జీరో టాలరెన్స్ మెయిన్‌టెయిన్ చేస్తూ బిహార్ పోల్‌ను ఒక ఛాలెంజ్‌గా తీసుకుంది ఎలక్షన్ కమిషన్..

# బీటెక్ విద్యార్థి ఆత్మహత్య.. రెచ్చిపోయిన సీఐ

**చిత్తూరు: పెన్ పవర్:** చిత్తూరులోని సీతమ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ విద్యార్థి రుద్ర ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అతని కుటుంబ సభ్యులు న్యాయం కోసం కాలేజీ వద్ద ఆందోళనకు చేయడంతో వారిపై సీఐ రెచ్చిపోయారు.బిడ్డ మరణానికి కాలేజీ యాజమాన్యాన్ని ప్రశ్నించడానికి వచ్చిన కుటుంబికులను ఆయన బలవంతంగా తోసేశారు. దీనిపై న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# కర్ణాటకలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు తెలంగాణ వాసులు మృతి

**బీదర్: పెన్ పవర్:** బీదర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు, డీసీఎం వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తి ఆత్మహత్య



**రాచకొండ: పెన్ పవర్:** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణంచ జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య చేసుకున్నాడు. ఒంటిపై పెట్రోల్ పోసుకుని సింగిరెడ్డి మీన్ రెడ్డి(32) ఆత్మహత్యకుపాల్పడ్డాడు. కుశాయిగూడా ట్రాఫిఫ్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మీన్ రెడ్డి దమ్మాయిగూడా నివాసి గా గుర్తించారు.

మంగళవారం అర్ధరాత్రి సుమారు రెండు గంటలకు సంఘటన జరిగినట్లు సమాచారం, డ్రంక్ అండ్ డ్రైవ్ లో 120 వచ్చింది అని కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు.

# ఐఓడి సంస్థ నుంచి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న నారా భువనేశ్వరి

**లండన్: పెన్ పవర్:** లండన్ లోని మే ఫెయిర్ హాలులో ఐఓడి సంస్థ అవార్డుల ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్2025 అవార్డు సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అందుకున్నారు. ప్రజా సేవ, సామాజిక ప్రభావం అంశాల్లో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను ప్రతిష్టాత్మక ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ నుంచి భువనేశ్వరికి అవార్డు లభించింది.హెరిటేజ్ ఫుడ్స్ కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. రిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలో నారా భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డు స్వీకరించారు.జాతీయ స్థాయిలో ఎఫ్ఎంసీజీ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్ ను ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఐఓడి సంస్థ ఎంపిక చేసింది.

# రేషన్ బియ్యం కొట్టేసేందుకు కొత్త మర్గాలు..

**మహబూబ్ నగర్ నవంబర్ 5, పెన్ పవర్:**
మహబూబ్‌నగర్ జిల్లాలో రేషన్ బియ్యం గోదాంల నుంచి హమాలీలు భారీ దోపిడీకి పాల్పడుతున్నారు. పేదలకు చేరాల్సిన సన్నబియ్యాన్ని సంచులకు కన్నాలు వేసి పక్కదారి పట్టిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించాలని ప్రజలు, డీలర్లు డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. పేదలు పస్తులుండొద్దనే ఉద్దేశ్యంతో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారంచుట్టారు. అయితే.. కంచె చేను మేసిన చందంగా రేషన్ బియ్యం గోదాంలో హమాలీల భారీ దోపిడీకి పాల్పడుతున్నారు. పేదలకు సరఫరా చేయాల్సిన రేషన్ బియ్యం గోదాంల నుంచే పక్కదారి పడుతోంది.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్టాక్ పాయింట్ నుంచి రేషన్ దుకాణాలకు సన్న బియ్యం తరలిస్తున్న క్రమంలో.. హమాలీలే సంచులకు కన్నాలు వేసి బియ్యాన్ని కొల్లగొడుతున్న తీరు ఇప్పుడు చర్చనీయాంశంగామారింది.జిల్లాలో మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్లలో మొత్తం మూడు స్టాక్ పాయింట్లు ఉన్నాయి. వీటి ద్వారా కార్పొరేషన్, మూడు పురపాలక సంఘాలు, 17 మండలాల పరిధిలోని 506 రేషన్ దుకాణాలకు 5,902 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతినెలా సరఫరా అవుతుంది. ఈ కోటాను 2,71,760 మంది లబ్ధిదారులకు డీలర్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అక్టోబరు కోటా బియ్యాన్ని లారీల్లోకి లోడ్ చేస్తుండగా..కొందరు హమాలీలు గుట్టుచప్పుడు కాకుండా బియ్యం సంచులకు కత్తితో కన్నాలు వేస్తున్నారు. ఆ తర్వాత ఆ బియ్యాన్ని వేరే చిన్న సంచుల్లోకి మార్చి తరలిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియోలు ఇటీవల



సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కొంతకాలంగా తమకు స్టాక్ పాయింట్ల నుంచి వచ్చే ప్రతి సంచిలోనూ 5 నుంచి 8 కిలోల వరకు తరుగు వస్తోందని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుగుకు తామేబాధ్యత వహించాల్సి వస్తోందని వాపోతున్నారు. తాజాగా డీలర్ల నష్టానికి, పేదల కోటా తగ్గడానికి కారణం ఈ హమాలీలేనని స్పష్టమైంది. ప్రభుత్వం రేషన్ డీలర్లకు క్వింటాలుకు రూ.1.50 చొప్పున కమీషన్ చెల్లిస్తుంది.కానీ బియ్యం లబ్ధిదారులకు చేరకముందే సరఫరా వ్యవస్థలో ఉన్నవారే ఇలా దోపిడీకి పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. దళారుల సహకారంతో ఈ తరుగు బియ్యాన్ని పక్కకు మళ్లించి, బ్లాక్ మార్కెట్‌లోవిక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఈ దోపిడీ వీడియో వైరల్ అయినప్పటికీ.. ఇప్పటివరకు జిల్లా పౌర సరఫరాలశాఖ గానీ, ఉన్నతాధికారులు గానీ అధికారికంగా స్పందించిన దాఖలాలు లేవు.వెంటనే ఈ వీడియోపై విచారణకు ఆదేశించి, దోపిడీకి పాల్పడిన హమాలీలు, దీని వెనుక ఉన్న పెద్ద వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, డీలర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.


# ప్రచారంలో కేటీఆర్ కొత్త ఒరవడి



**హైదరాబాద్, నవంబర్ 5, పెన్ పవర్:**
తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ, రాజకీయ ప్రచార పద్ధతులు మారిపోతున్నాయి. సిట్టింగ్ స్థానం గెలిచి అధికార కాంగ్రెస్‌కు షాక్ ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తన ప్రచారాన్ని సరికొత్త స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ సభలు, మేనిఫెస్టోలు దాటి ప్రత్యర్థుల ప్రసంగాలను ఆయుధంగా మార్చి ప్రజల్లో చర్చ రేపుతున్నారు. రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీలు, వ్యాఖ్యలు వీడియోస్,క్లిప్స్ రూపంలో ప్రదర్శించటం ద్వారా 'వారు చెప్పింది %-% వారు చేసేది' అనే చూపిస్తున్నారు.ట్విట్టర్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలపై బీఆర్ఎస్ సైబర్ టీమ్ ఈ ప్రచారాన్ని వేగంగా విస్తరిస్తోంది.'సాక్ష్యాలతో మాట్లాడుతున్నాం' అనే ట్యాగ్‌లైన్‌తో ప్రచారం సాగుతుండటంతో ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. కేటీఆర్ వ్యక్తిగతంగానూ ఈ వీడియోలను షేర్ చేయడం, అర్థవంతమైన వ్యాఖ్యలతో పోస్ట్ చేయడం ప్రచారప్రభావాన్ని మరింత పెంచుతోంది. రేవంత్ రెడ్డి గతంలో చేసిన హామీలు అమలుకాలేదనే విమర్శను ఆధారంగా తీసుకుని బీఆర్ఎస్ ప్రచారం సాగిస్తోంది. రైతు రుణమాఫీ, ఉద్యోగ నోటిఫికేషన్లు, అభివృద్ధి ప్రాజెక్టులు వంటి అంశాలపై చేసిన వాగ్దానాలను మళ్లీ ప్రజల ముందుకు తెచ్చి 'మాట నిలబెట్టుకోని నాయకుడు' అనే ఇమేజ్‌ను బలపరుస్తుంది .తెలంగాణలో రాజకీయ ప్రచారం ఇప్పుడు కేవలం సభలు, రోడ్‌షోలకే పరిమితంకాకుండా డిజిటల్ ప్రదేశంలో నిర్ణయాత్మక స్థానాన్ని దక్కించుకుంది. ప్రసంగాల కట్స్, గ్రాఫిక్స్, డేటా ఆధారిత వీడియోలతో ప్రచారం జరగడం కొత్త ధోరణి. కేటీఆర్ ఈ మార్పును ముందుగానే గుర్తించి, ఆధునికకమ్యూనికేషన్ పద్ధతులను సమర్థవంతంగా వినియోగిస్తున్నారు. ప్రజలు ఈ ప్రచారాన్ని ఆసక్తిగా గమనిస్తున్నారు. కొందరు దీన్ని స్పష్టమైన పాలన విశ్లేషణగా స్వాగతిస్తుండగా, మరికొందరు 'వ్యక్తిగత విమర్శలకు వేదికగా భావిస్తున్నారు. కానీ రాజకీయ పరంగా, ఇది ప్రచారాన్ని కొత్త వైపు మలుస్తోంది అనే విషయమాత్రం స్పష్టం.కేటీఆర్ తీసుకున్న ఈ వ్యూహం, తెలంగాణ ఎన్నికల్లో ప్రచారానికి కొత్త నిర్వచనం ఇచ్చింది. స్వీయఘనతకన్నా, ప్రత్యర్థుల మాటలతోనే దాడి చేసే డిజిటల్ యుగం రాజకీయ ఆయుధంగా మారింది. రాబోయే వారాల్లో ఈ ప్రచారం ఫలితాలు ఎన్నికల సమీకరణాలపై ఎంత ప్రభావం చూపుతాయో చూడాలి.

# ఆ రోడ్డే డేంజర్... ఆరేళ్లలో 200 మంది పైగా మృతి

**హైదరాబాద్, నవంబర్ 5, పెన్ పవర్:**
తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 మంది దాకా చనిపోయారు. వాస్తవానికి ఈ రోడ్డు మీద జరిగిన ప్రమాదం కొత్తదేమి కాదు.ఎందుకంటే ఈ రోడ్డు అత్యంత డేంజర్. ఆ జిల్లాలోనే కాదు.. ఏకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారిగా ఇది పేరుపొందింది. ఈ రోడ్డు మీద జరిగిన ప్రమాదాలలో 200 మంది దుర్మరణం చెందారు.600 మంది తీవ్రంగా గాయపడ్డారు. వాస్తవానికి ఈ రోడ్డు ఇలా ఎందుకు మారిందంటే..జాతీయ రహదారి 163 అప్పా జంక్షన్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మించాలని ఎప్పటినుంచో ప్రతిపాదన ఉంది . అయితేఈ రోడ్డుకు రెండు వైపులా కూడా చెట్లు విపరీతంగా ఉన్నాయి. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు ఇవ్వడం లేదు. అందువల్లే ఈ రోడ్డు నిర్మాణానికి అంతరాయం ఏర్పడుతోంది. హైదరాబాద్, బీజాపూర్ జాతీయ రహదారి163(ఇది చేవెళ్ల వికారాబాద్ తాండూరు రూట్) పై గడచిన ఐదు సంవత్సరాల కాలంలో విపరీతమైన రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ రోడ్లు అత్యంత ఇరుకుగా ఉంటాయి. దీనికి తోడు షార్ప్ బెండ్స్ ప్రమాదకరంగాఉంటాయి. ఈ రోడ్డు మీద ఓవర్ లోడ్ టిప్పర్లు నిత్యం వెళ్తూనే ఉంటాయి. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రతినెల రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. సోమవారం నాటి రోడ్డు ప్రమాదానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రధానకారణమని తెలుస్తోంది. ఇక గత ఏడాది డిసెంబర్ 2న ఆలూరు గేటు వద్ద ఓ లారీ కూరగాయల విక్రయిస్తున్న వ్యాపారుల మీదకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు చూస్తుండగానే చనిపోయారు. పదిమంది అత్యంత తీవ్రంగా గాయపడ్డారు. అంతకంటే ముందు రోజు ఇదే ప్రాంతంలో ప్రమాదం జరిగింది. మీర్జాగూడ గేటు



దగ్గర ఒక కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు.ఇదే ఏడాదిఆగస్టు 26న చేవెళ్ల బస్సు స్టాండ్ దగ్గర సిమెంట్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతురు దుర్మరణం చెందారు. పరిగి, రంగాపూర్ రహదారిలో ఆగి ఉన్న లారీని పెళ్లి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇక సోమవారం జరిగిన ప్రమాదంలో 20 మంది స్పాట్ లోనే చనిపోవడం ఆందోళన కలిగిస్తోంది. 2018 నుంచి ఇప్పటివరకు జరిగిన అనేకప్రమాదాలలో 200 మంది చనిపోయారు. దాదాపు 600 మంది గాయపడ్డారు. గాయపడిన వారు మొత్తం దివ్యాంగులుగా మారిపోయారు.ఈ రోడ్డు మొత్తం సింగల్ లైన్ లోనే ఉంటుంది. దీనిని నాలుగు వరుసలుగానిర్మించాలని 2021 లోనే చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కోరారు. ఈ రోడ్డు నిర్మాణానికి రేవంత్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసింది. అయితే ఇక్కడి రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత స్వార్థాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డుపనులకు అడ్డంకులు సృష్టించారు. ఫలితంగా ఈ రోడ్డు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మారిపోయింది. రోడ్డు ఇరుకుగా ఉండటం వల్లే సోమవారం రెండు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. ఈప్రమాదాల్లో 20 మంది చనిపోయారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లతోపాటు పదిమంది పురుషులు.. 9 మంది మహిళలు ఉన్నారు. అందులో ఒక చిన్నారి కూడా ఉండడం అత్యంత విషాదం.

# అజార్ హెూంశాఖ కోసం పట్టు పట్టారా...?



**హైదరాబాద్, నవంబర్ 5, పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేసి నాలుగు రోజులు అవుతోంది.మంగళవారం అజారుద్దీన్ కు మైనార్టీ శాఖతో పాటు, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించడం జరిగింది. అయితే ఈ నాలుగు రోజుల్లో ఏం జరిగింది. శాఖ కేటాయంపులో జాప్యానికి కారణాలేంటి. క్రికెట్ టీంలో అజారుద్దీన్‌కు టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ (బ్యాట్స్‌మెన్) గా గుర్తింపు ఉంది. ఇప్పుడు రేవంత్ సర్కార్‌లోకూడా కీలక శాఖనే తనకు ఇవ్వాలని మాజీ క్రీడాకారుడు అజారుద్దీన్ పట్టుబడుతున్నట్లు సమాచారం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా హెూం శాఖను మైనార్టీ వ్యక్తి అయిన మహమూద్ అలీకి మాజీ సీఎం కేసీఆర్‌కట్టబెట్టారు. అదే తరహాలో కీలక హెూం శాఖ తనకు ఇవ్వాలని అజారుద్దీన్ పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చినట్లు సంకేతాలు పంపినట్లు అవుతుందన్నది అజార్‌వాదన.అయితే, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు, క్రీడా శాఖను ఇవ్వాలని, అవసరం అయితే మరో శాఖను ఇచ్చేందుకు సిద్ధమని అజార్‌కు ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం సామాజికసమీకరణాల వల్ల కీలకమైన హెూం శాఖను కేటాయించడం కుదరదని తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది. అయితే, తనకు హెూం శాఖనే ఇవ్వాలని అజారుద్దీన్ పట్టుబట్టారని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. హెూం శాఖఇవ్వడం కష్టమని, అందుకు చాలా సమీకరణాలు అడ్డు వస్తున్నాయని ఏఐసీసీ ముఖ్య నేతల ద్వారా కూడా అజార్‌కు రేవంత్ రెడ్డి నచ్చచెప్పించినట్లు సీనియర్ నేతలు చెబుతున్నారు. ఈ కారణంగానే అజారుద్దీన్‌కుమైనార్టీ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించారగత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ స్థానం నుండి పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం పట్ల పార్టీలోని సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తితోఉన్నట్లు తెలుస్తోంది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల నేపథ్యం (నేపధ్యంలో) లో ఈ నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని నచ్చచెబుతున్నా, తమ సేవలకు గుర్తింపు ఇవ్వరా అని సదరు సీనియర్లు రేవంత్ రెడ్డినిప్రశ్నించినట్లు సమాచారం. అయితే, ఇలాంటి పరిస్థితుల్లో హెూం శాఖ వంటి కీలక శాఖను అజార్‌కు కట్టబెడితే అగ్నికి ఆజ్యం పోసినట్లు అవుతుందేమో అన్న ఆలోచనలో సీఎం రేవంత్ ఉన్నట్లు ఆయన సన్నిహితులుచెబుతున్నారు. ప్రస్తుతం మంత్రి వాకిటి శ్రీహరి నిర్వహిస్తున్న క్రీడా శాఖను, మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నిర్వహిస్తోన్న మైనార్టీ సంక్షేమ శాఖను వారి నుండి తీసి అజారుద్దీన్‌కు ఇవ్వాలని, వారిద్దరికీ ఇతర శాఖలనుకేటాయించాల్సిన అవసరం ఉందని పార్టీ ముఖ్యులు చెబుతున్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్ వద్ద హెూం శాఖ, విద్యా, మున్సిపల్, వాణిజ్య పన్నులు వంటి కీలక శాఖలు ఉన్నాయి. మంత్రుల మధ్య శాఖల మార్పు వంటిఅంతర్గత సమీకరణాల దృష్ట్యా అజార్‌కు తాను కోరిన హెూం శాఖ బదులు మైనార్టీ శాఖతో పాటు తన వద్దే ఉన్న పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను సీఎం కట్టబెట్టినట్లు తెలుస్తోంది.జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో ఎలాగైనాగెలవాలన్న లక్ష్యంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ కట్టబెట్టింది. మైనార్టీ ఓటర్లను ప్రభావితం చేయడం ద్వారా ఉపఎన్నికల్లో తమకు లబ్ధి కలుగుతుందన్నది హస్తం నేతల వ్యూహం. అయితే,అజారుద్దీన్‌కు కేటాయించే శాఖల ద్వారా మైనార్టీ ఓట్లను కొల్లగొట్టాలన్న ఆలోచనలో ఆ పార్టీ ఉంది. అయితే, అజారుద్దీన్ హెూం శాఖ కోసం పట్టుబట్టడం, ఇందుకు విముఖంగా రేవంత్ రెడ్డి ఉండటం వంటి కారణాల వల్ల శాఖ కేటాయింపులో కొంత జాప్యం జరుగుతోందని చెబుతున్నారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో అజార్‌కు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా గంపగుత్తగా మైనార్టీ ఓట్లు పొందడమే తమ లక్ష్యం అని, శాఖ కేటాయింపు వల్ల ఏదైనా బూమరాంగ్ (బూమ్ రాంగ్) అవుతే అది రివర్స్ స్వింగ్ అయి తామే క్లీన్ బౌల్డ్ కావాల్సి వస్తుందని హస్తం నేతలు విశ్లేషిస్తున్నారు. ఈ ఉపఎన్నిక వ్యూహంలో భాగంగానే మంత్రి అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖ తోపాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించినట్లు చెబుతున్నారు.హెూం శాఖ కావాలని పట్టుబట్టడం, పార్టీలో సీనియర్ల అభిప్రాయాలు, సామాజిక సమీకరణాలు, ప్రస్తుత మంత్రుల శాఖల పునఃకేటాయింపు వంటి కారణాలవల్లనే అజారుద్దీన్‌కు హెూం శాఖను కేటాయించలేని పరిస్థితి తలెత్తింది. మైనారిటీ వర్గానికి మంత్రి పదవి దక్కినప్పటికీ, నాలుగు రోజులైనా శాఖ కేటాయించలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేసే అవకాశం ఉన్నందున అజారుద్దీన్ కు మైనార్టీ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెశ్ శాఖలనును కేటాయించడం జరిగినట్లు తెలుస్తోంది. అయితే, సీఎం రేవంత్ రెడ్డి తాను కోరుకున్నట్లు మంత్రి అజారుద్దీన్‌కు హెూం శాఖ కాకుండా ఇతర శాఖలను కేటాయించడం జరిగినట్లు అర్థం అవుతోంది.

# జనంలోకి జగన్



**విజయవాడ, నవంబర్ 5, పెన్ పవర్:** సాధారణంగా జగన్ పర్యటన అంటేనే చాలా రకాల సీన్లు క్రియేట్ అవుతాయి. మొన్న ఆ మధ్యన ఆయన విజయవాడ జైలులో ఉన్న వల్లభనేని వంశీ మోహన్ ను పరామర్శించారు. ఆ సమయంలో జగన్ మామయ్య.. అంటూ ఓ చిన్నారి గుక్క తిప్పుకోకుండా ఏడుస్తూ ఉంటుంది. చివరకు జగన్ ఎత్తుకొని ముద్దు పెట్టేసరికి సైలెంట్ అవుతుంది. అయితే తరువాత ఆ చిన్నారి గురించి అసలు నిజం తెలిసేసరికి అవాక్కు కావడం జనం వంతు అవుతుంది. అదంతా ఐప్యాక్ ఏర్పాట్లు అని తెలిసిపోయింది. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి రేపటి పర్యటనపై అందరి అంచనాలు ఉన్నాయి.చంటి సినిమాలో మీనా పాత్ర గురించి తెలుసు కదా? ఆమె ఇంటి నుంచి బయటకు వెళితే ఊర్లో ఉన్న పురుషులు కిందకు తలదించుకోవాల్సిందే. ఆ స్థాయిలో జగన్మోహన్ రెడ్డి పర్యటన ఉంటుందని చెప్పలేం కానీ.. జగన్ జనాల్లోకి వస్తే ఐప్యాక్ టీం రంగంలోకి దిగాల్సిందే. ఐప్యాక్ మనుషులు రంగంలోకి దిగుతారు. ఎవరి పాత్రల్లో వారు లీనం అవుతారు. అయితే 2014 నుంచి 2019 వరకు ఐప్యాక్ నటనలు వర్కౌట్ అయ్యాయి. 2019 నుంచి 2024 మధ్య అంతా బాగున్నట్టే కనిపించాయి. కానీ 2024 నుంచి వారు చేసిన ప్రతి ప్రయత్నం వికటిస్తూనే ఉంది. అయితే జగన్ హాజరైన ప్రతి చోటా ఐపాక్ టీం అదే జనాలతో మమేకం అయిపోతుంది.అయితే ఒక్క జగన్మోహన్ రెడ్డి తోనే కాదు. గతంలో లోకేష్ తో కూడా ఈ ఐపాక్ టీం పనిచేసింది. ఆయన గురించి విస్తృతంగా ప్రచారం చేసింది. అయితే అది సానుకూలంగా కాదు. వ్యతిరేకంగానే ప్రచారం చేసింది. లోకేష్ పాదయాత్ర చేసిన సమయంలో వేలాదిమంది ఐప్యాక్ ప్రతినిధులు వ్యతిరేక ప్రచారానికి దిగారు. కానీ అది వర్క్ అవుట్ కాలేదు. అదే సమయంలో జగన్ సిద్ధం సభలను సైతం జాకీలతో పెట్టి లేపే ప్రయత్నం చేశారు. అది కూడా ప్రజల్లోకి వెళ్లలేదు. అధికారంలో ఉన్నప్పుడు అలా ఉంటే.. ఓటమి ఎదురయ్యేసరికి జగన్ చేసే ప్రతి ప్రయత్నం వికటిస్తూ వస్తోంది. ఐప్యాక్ చర్యలు ఇట్టే తెలిసిపోతున్నాయి. అయితే ఈరోజు తుఫాన్ బాధితుల పరామర్శకు వస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. కృష్ణాజిల్లాలో తుఫాన్ బాధితులను పరామర్శించనున్నారు. దీంతో ఐపాక్ పెర్ఫార్మెన్స్ ఎలా ఉంటుందోనన్న టాక్ నడుస్తోంది. చూడాలి వారి ప్రయత్నాలు ఎలా ఉంటాయో..?

# కృష్ణానదిపై ప్రతిష్ఠాత్మక హైలెవల్ వంతెన




**మహబూబ్ నగర్ నవంబర్ 5, పెన్ పవర్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల మండలం కొత్తపల్లి నుంచి ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామాన్ని కలుపుతూ కృష్ణానదిపై ఒక ప్రతిష్ఠాత్మక హైలెవల్ వంతెన నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ప్రాంతంవిషయంలో స్పష్టత రావడంతో రోడ్లు, భవనాల శాఖ ఈ వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. ఈ వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల దాఖలుకు నేడు ఆఖరి తేదీగాగడువు విధించినట్లు రోడ్లు, భవనాల శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎల్–1గా నిలిచిన గుత్తేదారులతో ఒప్పందాలు పూర్తి చేసి.. వచ్చే వేసవి కాలంలో వంతెన నిర్మాణ పనులనుఅధికారికంగా మొదలు పెట్టే అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు.ప్రస్తుతం ఉన్న జూరాల డ్యాం వంతెనపై భారీ వాహనాల రాకపోకలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. డ్యాం వంతెనపై 10 టన్నులకు మించివాహనాల రాకపోకలు నిషేధించినప్పటికీ.. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా సుమారు 45 టన్నుల బరువున్న వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తున్నాయి. దీని కారణంగా వంతెన బేరింగ్ వ్యవస్థ దెబ్బతినేప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్తు అవసరాలను, డ్యాం భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నాలుగు వరుసల అదనపు వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.తొలిదశలో రూ. 84.26 కోట్లవిలువైన పనులకు రోడ్లు, భవనాల శాఖ ద్వారా టెండర్లు పిలిచారు. ఈ వంతెన నిర్మాణంతో పాటుగా.. ఆత్మకూరు వైపు, గద్వాల మండలం కొత్తపల్లి వైపు రెండువైపులా కలిపి 10.50 కి.మీ. మేర నూతన రహదారినిర్మాణం కూడా చేపట్టనున్నారు. దీనికి సంబంధించిన టెండర్లు రెండో దశలో పిలిచే అవకాశం ఉంది. వంతెన నిర్మాణ ప్రాంతంపై తొలుత కొంత సందిగ్ధత నెలకొంది. రేవులపల్లి వద్దనే వంతెన నిర్మించాలని అక్కడి గ్రామాలప్రజలు కోరగా.. కొత్తపల్లి గ్రామం వద్ద నిర్మించాలని గద్వాల పట్టణంతో పాటు పలు గ్రామాల ప్రజలు పట్టుబట్టారు.భవిష్యత్తు అవసరాలను, కొత్తకోట – గద్వాల – మంత్రాలయం జాతీయ రహదారి ప్రతిపాదనలను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం కొత్తపల్లి వైపు మొగ్గు చూపింది. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న ఈ జాతీయ రహదారి మంజూరైతే.. అది జూరాల వద్ద కృష్ణానది మీద వంతెన నిర్మాణంతో గద్వాలకు అనుసంధానం కానుంది. ఈ ప్రతిపాదన కూడా కొత్తపల్లి వద్ద వంతెన నిర్మాణానికి బలం చేకూర్చింది. కొత్తపల్లి–జూరాల గ్రామాల మధ్య కృష్ణానదిపై మొత్తం 1.50 కి.మీ పొడవుతో దీనిని నిర్మించనున్నారు. నూతన రహదారి, బ్రిడ్జి కలిపి మొత్తం అంచనా వ్యయం రూ. 121.92 కోట్లు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల మధ్య రవాణా మరింత సులభతరం కావడమే కాక, జూరాల డ్యాం వంతెనపై ఉన్న భారం కూడా గణనీయంగా తగ్గుతుంది.

# విహెచ్పి,భజరంగ్ దళ్ ఆద్వర్యంలో గ్రూప్ నిర్ధారణ రక్త పరీక్షలు

**మంథని: పెన్ పవర్:** హుతాత్మ దివాస్ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి మంథనిలో గ్రూప్ నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు.పట్టణంలోని కృష్ణా ల్యాబు సహకారంతో రక్త దానం చేసేందుకు ముందుకు వచ్చే వారికి గ్రూప్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మంథని ప్రఖండ సహ కార్యదర్శి నామిని నాగేష్ మాట్లాడుతూ 1992 అయోధ్య మొదటి కరసేవలో అమరులైనరామ్ కొఠారి, శరత్ కొఠారి సోదరుల ఆత్మ బలిదానాలని స్మరిస్తూ ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు మరియు గ్రూప్ టెస్ట్ చేపించడం జరుగుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం అత్యవసరంసమయంలో రక్తం దాతలుగా స్పందించడానికి ఎల్లప్పుడూ విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. భజరంగ్ దళ్ మంథని ప్రఖండ ప్రముఖ్ నరేడ్ల రాజేష్ మాట్లాడుతూ కేంద్రీయ బజరంగ్ దళ్ ఆదేశానుసారం ఈ రక్త పరీక్ష కార్యక్రమం నిర్వహించామని ఆపదలో ఉన్న ప్రతి వ్యక్తికి సేవ చేయడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ కార్యకర్తలు భోగే సందీప్, తాటి రాము, ఉడుత రాంబాబు, చింత కింది చరణ్ , మిట్టపల్లి రోహిత్, అట్టం చిన్నా, బొడ్డు కుమార్ ,పంకజ్ పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మిలో అక్రమాలు

**హైదరాబాద్, నవంబర్ 5, పెన్ పవర్:** పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక సాయం అందించేందుకు గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం అమలులో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. నకిలీ సర్టిఫికెట్లతో కొందరుదళారులు పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. పెళ్లైన 15 ఏళ్ల తర్వాత కూడా చెక్కులు రావడం, ఒకే అమ్మాయికి రెండుసార్లు చెక్కులు రావడం వంటి ఘటనలు మహబూబ్‌నగర్‌లో కలకలం రేపుతున్నాయి.విషయం తెలుసుకున్న అధికారులు చెక్కులు వెనక్కి తీసుకున్నారు. ఆ వివరాలు..పేదింటి ఆడబిడ్డ వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుడదనే ఉద్దేశంతో గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చింది.18 ఏళ్లు నిండిన పేదింటి ఆడబిడ్డ వివాహం సందర్భంగా ప్రభుత్వం అక్షరాల లక్షా పదహారు రూపాయల (రూ.1,00,116) సాయం అందిస్తుంది. ఇది పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుంది. వివాహం అయిన తర్వాత సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించి.. కళ్యాణ లక్ష్మి పథకానికి అప్లై చేసుకోవాలి. అయితే కొందరు దళారులు, కేటుగాళ్లు నకిలీ సర్టిఫికెట్లతో పథకాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్‌ఈ తరహా సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. పెళ్లైన 15 ఏళ్ల తర్వాత కళ్యాణి లక్ష్మి చెక్కు రావడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది.నకిలీ సర్టిఫికెట్లతో కళ్యాణ లక్ష్మి చెక్కులు పొందడానికి ప్రయత్నించిన దళారుల వ్యవహారం తెర మీదకు వచ్చింది. మూడు రోజుల




క్రితం ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లా ఊట్కూరు మండలంలో కొందరికి కళ్యాణ లక్ష్మి చెక్కులు విడుదల చేసింది. అయితే వీటిలో మూడు చెక్కులుమిగిలిపోవడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. ఊట్కూరు గ్రామానికి చెందిన ఓ మహిళకు 15 సంవత్సరాల క్రితమే వివాహం అయ్యింది. కానీ దళారులు నకిలీ సర్టిఫికెట్లతో.. ఆ మహిళ పేరు మీద కళ్యాణ లక్ష్మికిదరఖాస్తు చేశారు. తాజాగా ఆమెకు చెక్కు మంజూరైంది. విషయం తెలిసిన సదరు మహిళ ఆశ్చర్యపోయింది. మరో మహిళకు కూడా ఇలానే కళ్యాణ లక్ష్మి చెక్కు వచ్చింది. ఆమె దాన్ని బ్యాంకులో జమ చేసింది. అయితే ఈ మోసం గురించి తెలుసుకున్న రెవెన్యూ అధికారులు.. ఆ ఖాతాను హెూల్డ్‌లో పెట్టారు.ఊట్కూరు మండలంలోని మరో గ్రామంలో కూడా ఇదే తరహా మోసం వెలుగులోకి వచ్చింది. పెద్దజట్రం గ్రామానికి చెందిన ఎంలింగమ్మకు మూడు సంవత్సరాల క్రితం వివాహం అయ్యిది. మద్దెల్‌బీడు గ్రామానికి చెందిన యువకుడితో.. లింగమ్మ తల్లిదండ్రులైన సిద్రామప్ప, ఈరమ్మ దంపతులు ఆమె వివాహం జరిపించారు. వివాహం అయిన కొన్నిరోజులకే.. లింగమ్మకు కళ్యాణ లక్ష్మి చెక్కు వచ్చింది. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి లింగమ్మకు కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేశారు.తాజాగా కొందరు కేటుగాళ్లు.. నకిలీ పత్రాలతో 2024%KL%301286711 నంబరు మీద మళ్లీ కళ్యాణ లక్ష్మికి అప్లై చేశారు. దీంతో అక్టోబర్ 22న ఇచ్చిన కళ్యాణ లక్ష్మి జాబితాలో లింగమ్మ పేరు మళ్లీ వచ్చింది. అయితే ఆమె తల్లి పేరు స్థానంలో మరో మహిళ పేరుతో చెక్కు జారీ మంజూరు చేశారు.

చెక్కులో లింగమ్మ తల్లి పేరు స్థానంలో ఉన్న మహిళకు అసలు కుమార్తెలే లేరు. అలాంటి ఆమె పేరు మీద చెక్కు రావడం స్థానికంగా కలకలం రేపుతోంది.ఈ విషయం తెలుసుకున్న అధికారులు.. సిబ్బందిని గ్రామానికిపంపించి.. ఈ చెక్కుల గురించి విచారించారు. అనర్హులు ఉన్నారని తేలటంతో.. ఆ చెక్కులను తిరిగి అధికారుల వద్దకు పంపారు. తప్పుడు పత్రాలతో దరఖాస్తు చేసుకున్న దళారులపై చర్యలు తీసుకుంటామనిఅధికారులు తెలిపారు.

# టీచర్లకు అగ్నిపరీక్షలు



**హైదరాబాద్, నవంబర్ 5, పెన్ పవర్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లోని ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2025) గుది బండలా మారింది. 2011కి ముందు డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు సర్వీస్‌లో కొనసాగాలంటే టెట్ ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1వ తేదీన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. వీరంతా రెండేళ్లలోపు టెట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని గడువు ఇచ్చింది. అయితే ఐదేళ్లలోపు సర్వీసు ఉన్నవారికి మాత్రంటెట్ నుంచి మినహాయింపు ఇచ్చారు. వీనే పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ ఉత్తీర్ణులు కావాల్సిందేనని స్పష్టం చేసింది. ఇప్పుడు ఈ నిబంధనలు ఉపాధ్యాయులను కలవరపెడుతున్నాయి.రాష్ట్రంలోని ప్రస్తుతంవిధుల్లో ఉన్న 1.8 లక్షల మంది టీచర్లు ఉన్నారు. వీరంతా రెండేళ్లలో టెట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. వీరిలో పీఈటీ, పీడీలకు టెట్ అవసరం లేదు. వీరిని మినహాయించే దాదాపు లక్షన్నర మంది టీచర్లు టెట్‌పరీక్షలో అర్హత సాధించవల్సి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2010 ప్రకారం ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. 2010 తర్వాత ఉపాధ్యాయ పోస్టులలో చేరిన వారంతా టెట్ ఉత్తీర్ణతసాధించి చేరిన వారే కావడం విశేషం. 2010 కంటే ముందు కేవలం డీఎస్సీ పరీక్షను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇందులో ప్రతిభ కనబరచిన వారికి ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చారు. అయితే ఇప్పుడుసుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో 2027 ఆగస్టు 31వ తేదీలోపు వీరంతా టెట్ ఉత్తీర్ణులు కావాల్సి ఉంది.సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఒకవేళ రెండేళ్లలో వీరంతా టెట్ ఉత్తీర్ణత సాధించలేకుంటే ఉద్యోగం వదులుకోవల్సిఉంటుందని తీర్పు సందర్భంగా సుప్రీం స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లోని ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చట్టాన్ని పరిగణలోకి తీసుకొని ఇన్ సర్వీస్‌లో ఉన్న ప్రతిఒక్కరూ టెట్ ఉత్తీర్ణత సాధించాలని చెప్పడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని ఎన్‌సీటీఈ మార్గదర్శకాలలో సవరణ చేసే విధంగా రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఉపాధ్యాయులుడిమాండ్ చేస్తున్నారు. టెట్ పరీక్ష ఉపాధ్యాయులకు గుడిబండగా మారిందని, పాతికేళ్లకు పైగా ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయులు ఇప్పుడు చదివి రాయాలంటే విద్యార్థుల భవిష్యత్ ఏమౌతుందో కనీసం పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇటు టెట్ పరీక్షకు చదవాలా? విద్యార్థులకు చదువు చెప్పాలా? అంటూ ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కూటమి సర్కార్ టెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి నవంబర్ 23వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది. దీంతో ఇన్ సర్వీస్ టీచర్లంతా టెట్ రాయాలా? వద్దా? అంటూ మల్లగుల్లాలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేసి మినహాయింపు ఇస్తుందేమోనని ఆశతో ఎదురు చూస్తున్నారు.

## 7 కోట్లు.. 55 మీటర్లు..

## 100మందిని ఒకేసారి ఆపగలిగే దృఢత్వం

**విశాఖపట్టణం, నవంబర్ 5, పెన్ పవర్:** భవిష్యత్తులో ఏ ఇజమూ ఉండదు.. కేవలం టూరిజం మాత్రమే ఉంటుంది " అని ఏపీ సీయం చంద్రబాబు పదే పదే చెబుతుంటారు. దాని తగ్గట్టే ఆంధ్రప్రదేశ్లో టూరిజం ప్రాజెక్టులు చాలానే పట్టాలు ఎక్కాయి. కొన్ని ప్రభుత్వమే చేపడుతుంటే మరికొన్ని పీపీపీ మోడల్ లో తయారవుతున్నాయి. అయితే మాటల్లో చెప్పినంత వేగంగా ఇవి రియాల్టీ లోకి రావడం లేదు. చాలా విషయాల్లో కమ్యూనికేషన్ గ్యాప్ బలంగానే ఉంది. అలాంటి వాటికి ఉదాహరణ వైజాగ్ లోని కైలాసగిరి గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్. నెలల క్రితమే తయారైన ఈ బ్రిడ్జ్ ఇప్పటికీ ఓపెన్ కాకపోవడం వైజాగ్ వాసుల్లో అసహనాన్ని రేకెత్తిస్తోందిభారతదేశంలోనే ఇంకెక్కడా లేని అతి పెద్ద కేంటి లివర్ గ్లాస్ బ్రిడ్జ్ విశాఖలో రెడీ అయిందనే వార్త ఒక్క వైజాగ్ వాసులకే కాక రెండు తెలుగు రాష్ట్రాల్లోని టూరిస్టులకు చాలా ఉత్సాహాన్ని ఇచ్చింది. కైలాసగిరి కొండ అంచు పై నుండి గ్లాస్ బ్రిడ్జిపై నడుస్తూ పర్వతం,లోయ, అడవి,సముద్రం ఇలా విభిన్నమైన ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే అవకాశం ఈ గ్లాస్ బ్రిడ్జ్ ఇస్తుందని అందరూ ఉప్పొంగి పోయారు. మొదట్లో ఆగస్టు 15 టైమ్ కి రెడీ అవుతుందని భావించినా పనులు ఆలస్యం వల్ల సెప్టెంబర్ లో ప్రారంభిస్తామన్నారు.వైజాగ్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఇంకెప్పుడు ? నిర్మాణం పూర్తయినా ఎదురుచూపులు ఎందుకు? సెప్టెంబర్ 25 కి బ్రిడ్జి ఓపెన్ అవుతుందని వార్తలు కూడా వచ్చాయి. తర్వాత అక్టోబర్ వచ్చింది, దసరా, దీపావళి కూడా వెళ్లిపోయాయి. నవంబర్ నెల కూడా వచ్చేసింది. అయినప్పటికీ ఈ స్కైవాక్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఎప్పుడు అనేది తెలియక వైజాగ్ వాసులు అయోమయంలో పడ్డారు. టూరిజం పరంగా ఎంతో పొటెన్షియల్ ఉన్న వైజాగ్ లో ఈ గ్లాస్ బ్రిడ్జ్ పెద్ద అట్రాక్షన్ అవుతుందని అందరూ భావిస్తున్నారు. ఏడు కోట్లు ఖర్చుపెట్టి 55 మీటర్ల పొడవున ఈ గ్లాస్ బ్రిడ్జ్ ని నిర్మించారు. కేరళ లో ఇలాంటి బ్రిడ్జ్ ఇంకొకటి ఉంది కానీ దాని పొడవు 38 మీటర్లే. ఇదే ఏడాది మీజోరామ్ లో కూడా ఐజ్వాల్ స్కై వాక్ పేరుతో ఒక గ్లాస్ బ్రిడ్జ్ ఓపెన్ చేశారు కానీ దాని పొడవు 10 మీటర్లే. ఎలా చూసినా విశాఖపట్నం లోని స్కై వాక్ బ్రిడ్జ్ దేశం లోనే చాలా పెద్దది. 250%ఎఎ% వేగం తో వీచే గాలులను సైతం తట్టుకునేలా దీన్ని నిర్మించినట్టు చెబుతున్నారు. %ఎవీ=ణూ% ఈ నిర్మాణన్ని సూపర్ వైజ్ చేస్తుండగా కేరళకు చెందిన %=జీ% అడ్వెంచర్స్ సంస్థ నిర్మాణం చేసింది. ఇది ఒకేసారి 100 మంది బరువును తట్టుకుంటుంది అని నిర్వాహకులు చెబుతున్నారు.%ఎవీ=ణూ% చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఈ స్కై వాక్ బ్రిడ్జ్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. చాలాసార్లు వెళ్లి నిర్మాణాన్ని పర్యవేక్షించి వచ్చారు. ఆయన ఈ స్కైవాక్ బ్రిడ్జిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఓపెన్ చేయించాలని ప్రయత్నిస్తున్నారని సమాచారం. బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత లోకేష్ రెండుసార్లు వైజాగ్ వెళ్లి వచ్చారు. అయినప్పటికీ స్కై వాక్ బ్రిడ్జ్ ఓపెన్ కాలేదు. లోకేష్ టైం దొరక్కే గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ లేట్ అవుతుందని వీఎంఆర్డిఏ వర్గాలు చెబుతున్నాయి వైజాగ్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఇంకెప్పుడు ? నిర్మాణం పూర్తయినా ఎదురుచూపులు ఎందుకు? ఈ నెలలో ( నవంబర్ 14-15 తేదీల్లో ) వైజాగ్ లో రెండు రోజులపాటు అంతర్జాతీయ సదస్సు జరగబోతుంది. పెట్టుబడులను ఆకర్షించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా దీన్ని నిర్వహిస్తోంది. దేశ విదేశాల్లోని పారిశ్రామిక వ్యాపార అతిథులను ఆహ్వానించడం కోసం సీఎం చంద్రబాబు లోకేష్ విదేశీ పర్యటనలు సైతం చేసి వచ్చారు. వైజాగ్ లోని టూరిజం అట్రాక్షన్లు అన్నింటికీ క్రొత్త అందాలు దిద్దుతున్నారు. మరి ఆ సందర్భంగానన్నా వైజాగ్ స్కై వాక్ బ్రిడ్జ్ ని అందుబాటులోకి తీసుకొస్తారో లేదో చూడాలని సగటు విశాఖ వాసి కోరుతున్నాడు.

## జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు రెడీ

**విజయనగరం, నవంబర్ 5, పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్లో కొత్త విమానాశ్రయాల దిశగా అడుగులు పడుతున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం అయ్యాయి. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు భోగాపురం ఎయిర్పోర్ట్ పనులను పరిశీలించి, ఉత్తరాంధ్రకు ఇది కీలక కేంద్రంగా మారుతుందని తెలిపారు. 2026 జూన్ నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.ఆంధ్రప్రదేశ్లో కొత్త ఎయిర్పోర్టుల దిశగా అడుగులుపడుతున్నాయి.. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం చేశారు. ఈ మేరకు ఎయిర్పోర్ట్ పనుల్ని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు పరిశీలించారు, పనుల పురోగతిపై ఆరా తీశారు. భోగాపురం గ్రీన్ఫీల్డ్ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు ఒక ముఖ్యమైన కేంద్రంగా మారుతుందన్నారు రామ్మోహన్ నాయుడు. ఈ విమానాశ్రయం పూర్తయితే, ఈ ప్రాంతంలో జరిగే ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా ఇది ఒక ప్రధాన కేంద్రంగా ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని ఒక పెద్ద సవాలుగా స్వీకరించారన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా, అనుకున్న సమయానికి విమానాశ్రయాన్ని పూర్తి చేయడానికి అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. 2026 జూన్ నెలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచిస్తున్నారన్నారు. ఈ ఏడాది డిసెంబరు చివరి వారంలో లేదా వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో విమానాశ్రయంలో విమానం ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందన్నారు రామ్మోహన్నాయుడు. విమానాశ్రయం చుట్టూ ఐదు స్టార్ హోటళ్లు కూడా వస్తున్నాయని, దీనివల్ల స్థానికులకు వారి ప్రతిభకు తగిన ఉద్యోగాలు లభిస్తాయన్నారు. తద్వారా, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే వారి సంఖ్య తగ్గుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయం పనులు నాణ్యతతో జరుగుతున్నాయని, విశాఖపట్నం కంటే ఇక్కడ ఎక్కువ విమానాలు నడిచేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని ఎయిర్లైన్స్తో మాట్లాడామన్నారు. నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్ సదుపాయాలు కల్పిస్తామని, గ్లోబల్ స్టాండర్డ్స్తో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నామన్నారు. భోగాపురం విమానాశ్రయంలో టాక్సీవే, రన్వేల నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణం 91.7 శాతం పూర్తి అయిందన్నారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది అన్నారు.భోగాపురం విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్నామని, ఈ నెలలో విశాఖలో నిర్వహించబోయే పారిశ్రామిక సదస్సులో ఏవియేషన్ రంగానికి సంబంధించిన పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. గతంలో కేంద్రమంత్రి అశోక్గజపతిరాజు పునాది వేసిన ఈ విమానాశ్రయం చివరి దశకు రావడం చాలా సంతోషంగా ఉందని.. భోగాపురం విమానాశ్రయం ఈ ప్రాంత రూపురేఖలను మార్చివేసి, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని అన్నారు. ఆ తర్వాత, విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన జీఎంఆర్, ఎల్అండ్టీ అధికారులతో ఒక సమీక్ష సమావేశం జరిగింది. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి విమానాశ్రయానికి త్వరగా చేరుకోవడానికి అవసరమైన కొత్త రోడ్ల నిర్మాణం, ట్రంపెట్ బ్రిడ్జి వంటి వాటిపై అధికారులతో చర్చించారు. ఈ కొత్త రోడ్లు, బ్రిడ్జిలు ప్రయాణ సమయాన్ని తగ్గించి, ప్రజలకు సౌకర్యంగా ఉంటాయని భావిస్తున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించాను. ప్రధాన టెర్మినల్ భవనం, అరైవల్-డిపార్చర్ జోన్లు, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్ తదితర కీలక సౌకర్యాలను పరిశీలించి, ఉత్తరాంధ్ర ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబించేలా డిజైన్లో మార్పులపై సూచనలు ఇచ్చాను. GMR మరియు L&T సంస్థలతో సమీక్షా సమావేశం నిర్వహించి, మిగిలిన పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ప్రతి అంశంలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటించాలని ఆదేశించాను.ప్రాజెక్టు ఇప్పటివరకు 91.7% పూర్తయినందుకు సంతోషంగా ఉంది. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థికాభివృద్ధికి, వాణిజ్యానికి, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మారనుంది. గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 2026 జూన్ నాటికి పూర్తి చేసి దేశానికి అంకితం చేయడానికి కట్టుబడి ఉన్నాము' అంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు.

## స్టూడెంట్స్ తో కాళ్లు నొక్కించుకున్న టీచర్ సస్పెండ్.

**శ్రీకాకుళం:పెన్ పవర్:** పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయురాలు వారితో కాళ్లు పట్టించుకున్న ఘటన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో వెలుగు చూసిన విషయంవిదితమే. ఉపాధ్యాయురాలు సుజాత సెల్ ఫోన్ లో మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకుంటున్న వీడియో ఆలస్యంగా బయటకు వచ్చింది. విచారణ అనంతరం ఉపాధ్యాయురాలు సుజాతనుసస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## పదేళ్ల బాలిక ఆత్మహత్య

**రామచంద్రపురంపెన్ పవర్:**రామచంద్రపురం పట్టణంలో భాష్యం స్కూల్లో 5వ తరగతి చదువుతున్న చిర్ర హాని రంజిత బాలిక (10) ఉరివేసుకొని చనిపోయిందని సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. సిర్ర రంజిత ,ఇంటిలోనే చున్నీతో హ్యాంగింగ్ చేసుకుంది. మృతురాలు ఓ ప్రైవేట్ స్కూల్లో ఐదవ తరగతి స్ చదువుతుంది. తల్లి సునీత రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో నర్స్ గా పని చేస్తుంది. బాలిక మృతిపై కేసును అన్నికోణాల్లో విచారణ చేస్తున్నామని రామచంద్రపురం పోలీసులు వెల్లడించారు.

# ఫోటో షూట్లు చేయడానికే జగన్ పర్యటన

**విజయవాడ పెన్ పవర్:**రైతు పరామర్శ పేరుతో జగన్ రెడ్డి డీజేలు పెట్టి పార్టీ జెండాలతో ఊరేగటానికే వచ్చాడు. రైతు కష్టంలో ఉన్నప్పుడు నేషనల్ హైవేపై టెంట్లు వేసుకుని రెడ్ కార్పెట్ మీద ఫోటోషూట్లు చేశాడని టీడీపీ నేత దేవినేని ఉమా విమర్శించారు. మొంథా తుఫాను సమయంలో రైతుల కష్టసమయంలో చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ గారు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. జగన్ మాత్రం ప్యాలెస్లో పడుకున్నాడు. పంటల భీమా కూడాఇవ్వలేదని జగన్ నిర్వాకాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో ఎండగట్టారు. జగన్ హయాంలో 60 లక్షల ఎకరాల్లో వేల కోట్ల పంట నష్టం, కానీ పరిహారం లేదు ు అబద్ధాలే ఎక్కువని అన్నారు.ప్రతిపక్షంలో చంద్రబాబు గారు నేలపై కూర్చుని నీ మెడలు వంచి రైతుల కోసం 590 కోట్ల
బీమా ప్రీమియం చెల్లించేలా చేశారు. కేంద్రం ఇచ్చిన ?3,600 కోట్లు కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేని నిర్వాహకంజగన్ది. 2024%-%25లో కూటమి ప్రభుత్వం 7.65 లక్షల మంది రైతుల వద్ద నుంచి ?12,857 కోట్లకు దాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో ఖాతాల్లో జమ చేసింది. 'అన్నదాత సుఖీభవ' కింద ?3,174కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. త్వరలో రెండో విడత నిధులు రానున్నాయి. ఉల్లి, పొగాకు, కోకో, మామిడి, టమాట రైతులను కష్టకాలంలో ఆదుకున్న ఘనత చంద్రబాబుది. జగన్ పాలనలో పోర్టల్లో కూడాతప్పుడు కోతలు, తప్పుడు డేటా. నేడు వచ్చి రైతు పరామర్శ పేరుతో కబుర్లు చెబుతున్నాడు. ఐదేళ్ల వైసీపీ హయాంలో 9 విపత్తులు,
?20 వేల కోట్ల నష్టం. కానీ రైతుల వద్దకు వెళ్లలేదు, అబద్ధాలతో కాలంగడిపాడు. జగన్ రైతులకు బకాయిగా పెట్టిన ?1,700 కోట్ల ధాన్యం డబ్బు కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. ధాన్యం డబ్బుల్లో కక్కుర్తి పడి గడ్డం గ్యాంగ్తో ప్యాలెస్కు జగన్ తరలించాడు . అధికారంలోకివచ్చిన నెల రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ?6,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసిందని అన్నారు.

# నారా లోకేష్ లో ఎంత మార్పు

**విజయవాడ, నవంబర్ 5, పెన్ పవర్:**
రాజకీయాల్లో ప్రతి అనుభవం అక్కరకు వస్తుంది. రాజకీయ పరిస్థితులు కూడా నేతలలో ఒక రకమైన మార్పునకు కారణం అవుతాయి. ఈ విషయంలో ఏపీ మంత్రి నారా లోకేష్ గురించి మనం ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. ఎలాంటి లోకేష్.. ఎలా మారారు అన్నది ప్రత్యర్థులకు తెలుసు. సొంత పార్టీ వారికి తెలుసు. ఏపీ ప్రజలకు తెలుసు. లోకేష్ ప్రతి మార్పును గమనిస్తున్నారు ఈ రాష్ట్ర ప్రజలు. వ్యతిరేకించిన వారే గౌరవిస్తున్నారు. వ్యతిరేకంగా ప్రచారం చేసిన వారి ఫిదా అవుతున్నారు. ఒక నాయకుడికి ఇంతకంటే ఏం కావాలి. గోల్డెన్ స్పూన్ తో పుట్టే నాయకుడి కంటే.. గ్రౌండ్ లెవెల్ నుంచి కష్టాలు ఎదురొడ్డి నిలిచేవాడే నిజమైన నాయకుడిగా అవతరిస్తాడు. అటువంటి ఛాన్స్ వచ్చింది నారా లోకేష్ కు. తాత ఎన్టీఆర్ మాజీ ముఖ్యమంత్రి. తండ్రి చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పదవి అలంకరించిన వారు. మామ బాలకృష్ణ తెలుగు సినిమా ఇండస్ట్రీలో టాప్ మోస్ట్ యాక్టర్. అటువంటి నారా లోకేష్ ఎంట్రీ ఎలా ఉండాలి. తండ్రి చంద్రబాబు గ్రాండ్ ఎంట్రీ ఇవ్వగలిగారు. కానీ అంతే మించి రాజకీయ ప్రత్యర్థులను ఇచ్చారు. కానీ వాటన్నింటినీ దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు నారా లోకేష్.2024 ఎన్నికల వరకు లోకేష్ పై ఎవరికీ నమ్మకం లేదు. చివరకు సొంత పార్టీ శ్రేణులకు సైతం ఏదో ఒక మూల అపనమ్మకం. రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమై వచ్చారు. సొంత పార్టీతో పాటు ప్రజలలో చిన్నపాటి ముద్రతో బయలుదేరారు లోకేష్. కానీ కేంద్ర పెద్దలతో మమేకం అయిన తీరు, తన తండ్రి అక్రమ అరెస్టు సమయంలో తపన పడిన తీరు, కూటమి కట్టడంలో వ్యవహరించిన తీరు, అధికారంలోకి వచ్చిన తరువాత పాలనతో పాటు పార్టీ పై ముద్ర చాటిన తీరు%ొ% ఇలా ప్రతి అంశంలోనూ పై చేయి సాధిస్తూ వచ్చారు. ఇప్పుడు నారా లోకేష్ అంటే ఒక శక్తి, ఒక వ్యవస్థ అన్నట్టు మార్చుకున్నారు.లోకేష్ తీసుకున్న నిర్ణయం అద్భుతంగా ఉంటుంది. తనను తాను భావి నాయకుడిగా ఆవిష్కరించుకునే తీరు కూడా ఆకట్టుకుంటుంది. నిర్ణయాల్లో తప్పుడు



వ్యవహారాలు ఉండవు. ఒకరి ప్రభావం కూడా ఉండదు. ఇటీవల జరిగిన రెండు ఘటనలే దానికి ఉదాహరణ. కాశీబుగ్గ లో ఓ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. పదిమంది చనిపోయారు. అక్కడ గుడి కట్టింది ఓ సామాన్య భక్తుడు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రతి ఒక్కరికి తిరుమల మాదిరిగా దర్శనం కల్పించాలన్న లక్ష్యంతో నిర్మించారు. కానీ ఈ ఘటన జరిగిన తర్వాత సదరు ఆలయ వ్యవస్థాపకుడు పై కేసు పెట్టాలని ఒత్తిడి పెరిగింది. అరెస్టు చేయాలన్న డిమాండ్ వచ్చింది. కానీ అందుకు అంగీకరించలేదు లోకేష్. అది సహేతుకం కాదని తేల్చేశారు. ఇటువంటి ప్రైవేటు దేవాలయాల విషయంలో ఒక వ్యవస్థను తేవాలని మాత్రమే చూశారు. సొంత పార్టీతోపాటు ప్రత్యర్థి పార్టీల ఒత్తిడికి ఎంత మాత్రం తలవంచలేదు లోకేష్.ఏపీకి చెందిన భక్తులు తమిళనాడులోని ఆలయాల సందర్శనకు వెళ్లారు. ప్రత్యేక బస్సులు వెళ్లారు. అక్కడి అల్లరి మూకాలతో పాటు ఆటో డ్రైవర్లు అడ్డగించారు. అల్లరి చేసే ప్రయత్నం చేశారు. ఆ సమస్య మంత్రి నారా లోకేష్ దృష్టికి వచ్చింది. ఇదో ప్రాంతీయ సమస్యగా మారుతుందని భావించారు లోకేష్. నేరుగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తో సంప్రదించారు. జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రాల మధ్య సమస్యగా మార్చవద్దని విజ్ఞప్తి చేశారు. ఉదయనిది స్టాలిన్ దీనికి సానుకూలంగా స్పందించారు. బస్సులో వెళ్ళిన ఏపీ భక్తులతో పాటు పర్యాటకులకు భద్రత కల్పించారు. ఈ రెండు ఘటనలు లోకేష్ భావి నాయకుడిగా ఊహించడానికి ఎంత మాత్రం తక్కువ కాదు అని తేలిపోయింది. ప్రజలకు పాలన అందించడం అంటే కేవలం హోదా అనుభవించడం కాదు. వారి కష్టసుఖాల్లో.. సుఖ దుఃఖాల్లో ఉండడం అని నిరూపించారు నారా లోకేష్. నిజంగా ఇది అభినందనీయమే. ఏపీకి ఒక భావి నాయకుడు లోకేష్ రూపంలో దొరికినట్టే.

# పాపం... శ్యామలేనా.. మిగిలింది

**విజయవాడ, నవంబర్ 5, పెన్ పవర్:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు పార్టీకి దూరమయ్యారు. 2024 ఎన్నికల్లో ఓటమి ఎదురైన తరువాత సినీ నటుడు అలీ తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని తేల్చేశారు. ఎన్నికలకు ముందే వైసిపి తో తనకు సంబంధం లేదన్నట్టు స్వచ్ఛందంగా తప్పుకున్నారు మంచు మోహన్ బాబు. అయితే నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళి మాత్రం కాస్త యాక్టివ్గానే ఉండేవారు. వైసీపీలో క్రియాశీలకంగా పని చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ వైసీపీ హయాంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కు సంబంధించి కేసు మెడకు చుట్టుకుంది. చాలా రోజులు పాటు పోసాని జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ ప్రభావం ఆయన ఆరోగ్యం పై కూడా చూపింది. దీంతో వైసీపీలో క్రియాశీలకంగా ఉండడాన్ని తగ్గించేశారు పోసాని. అయితే ఇప్పుడు సినీ పరిశ్రమ నుంచి ఉన్నది కేవలం మాజీ మంత్రి రోజా మాత్రమే. అయితే తాజాగా ఆమెకు సినీ యాంకర్ శ్యామల తోడైంది. ప్రస్తుతం ఆమె సైతం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.మొన్న ఆ మధ్యన కర్నూలు బస్సు ఘటన జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి దిగింది. హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఓ ద్విచక్ర వాహనదారుడు ఇందుకు కారణం అని తేలింది. అయితే సదరు యువకుడు బెల్ట్ షాపులో నకిలీ మద్యం తాగడం వల్లే ఆ ఘటనకు కారణమయ్యాడని యాంకర్ శ్యామల ఆరోపించారు. అయితే సదరు యువకుడు మద్యం దుకాణంలో మద్యాన్ని కొనుగోలు చేసిన సీసీ ఫుటేజీ బయటకు వచ్చింది. కేవలం ప్రభుత్వం పై విమర్శలు చేసేందుకే శ్యామల ఆతరహా ఆరోపణలు చేసినట్టు తేలింది. దీంతో కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్ననే పోలీస్ స్టేషన్కు వెళ్లారు శ్యామల. వెంట కర్నూలు వైసీపీ నేతలు ఉన్నారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఆ పార్టీకి క్రమేపి దూరమయ్యారు. కమెడియన్ అలీ లాంటి వ్యక్తులు సినీ పరిశ్రమలో ఇబ్బంది పడినట్టు వార్తలు వచ్చాయి. కానీ ఆయన కంటూ ప్రత్యేక గుర్తింపు సినీ పరిశ్రమలో ఉండడంతో నిలదొక్కుకున్నారు. మోహన్ బాబు సైతం ఏ పార్టీతో కలవకుండా తన పని తాను చేసుకుంటున్నారు. పోసాని కృష్ణ మురళి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధపడ్డారు. కానీ యాంకర్ శ్యామల మాత్రం తిరిగి బుల్లితెరపై కనిపించడమే మానేశారు. అయితే ఆమె రాజకీయాలు చేసిన తర్వాత వృత్తిపరంగా పెద్దగా అవకాశాలు లేకుండా పోయాయి. అందుకే నెలకు 3 లక్షల రూపాయల వేతనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మారిపోయారు అన్న వార్తలు వచ్చాయి. కానీ బుల్లితెరపై యాంకరింగ్ అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.



సేఫ్ జోన్ లో సీనియర్లు...

ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో దూసుకుపోతోంది. అమరావతి రాజధాని నిర్మాణం చేపడుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మరోవైపు విశాఖకు భారీ ఐటి సంస్థలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం పరిశ్రమలను ఏర్పాటు చేస్తోంది. అయితే ఏ చిన్న లోపం వెలుగు చూసినా దానిని హైలెట్ చేస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రజా పోరాటాలకు దూరంగా.. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారానికి దగ్గరగా ఉంటుంది ఆ పార్టీ. అయితే ఇప్పుడు అంతా సోషల్ మీడియా యుగం. ప్రజలకు ఇట్టే నిజాలు తెలిసిపోతున్నాయి. ఇటువంటి సమయంలో స్ట్రాటజీలు మార్చాలి. కానీ వైసీపీ పాత చింతకాయ వాసన మాదిరిగా.. అదే ధోరణితో ముందుకు సాగుతోంది. అయితే ఇప్పుడు అరెస్టులు అంటూ గగ్గోలు పెడుతోంది. ఒకసారి అరెస్టుల తీరు చూస్తుంటే ఇట్టే అర్థం అవుతుంది. ధర్మాన ప్రసాదరావు జోలికి వెళ్లారా? బొత్స సత్యనారాయణ పై కేసులు నమోదు చేశారా? ఒకసారి కేసుల నమోదు.. అరెస్టులు జరుగుతున్న నేతల ట్రాక్ రికార్డును చూస్తే ఇట్టే అర్థమయిపోతుంది.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. కల్తీ మద్యం కేసులో ఆయనను అరెస్టు చేశారు. వాస్తవానికి జోగి రమేష్ పై నమోదు చేసేందుకు చాలా కేసులు ఉన్నాయి. అరెస్టు చేసేందుకు అవసరమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రం తో పాటు నవ్యాంధ్రప్రదేశ్లో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు చంద్రబాబు. సీనియర్ మోస్ట్ లీడర్ కూడా.ఇంటిపై దాడికి ప్రయత్నించారు జోగి రమేష్. అప్పట్లో అది సంచలనమే. టిడిపి శ్రేణులు రక్తం మరిగింది. అధికార మదంతో నాడు జోగి రమేష్ ఆ ప్రయత్నం చేశారు. దానికి ఏం చేయాలి? అధికారంలోకి వచ్చిన వెంటనే జోగి రమేష్ ను అరెస్టు చేయాలి. ఆ ఛాన్స్ వచ్చింది కూడా.. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. అయితే ప్రభుత్వం ఇదే ఉదాసీనతతో ఉంటుందని భావించిన జోగి రమేష్.. కల్తీ మద్యంతో చెడ్డ పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. అలా ప్రయత్నం చేసే క్రమంలో ప్రధాన నిందితుడే తమను జోగి రమేష్ ప్రోత్సహించాడని బయట పెట్టేశారు. అంటే ఇప్పుడు అరెస్టు జరిగింది కొత్త కేసులో మాత్రమే. పాత కేసులను తిరగ దోడలేదు. కేవలం కొత్త కేసులో మాత్రమే జోగి రమేష్ ను అరెస్టు చేశారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో కూడా అలానే జరిగింది. ఆయన దూకుడు తనం తెలియంది కాదు. పద్ధతి లేకుండా మాట్లాడేవారు. చంద్రబాబు వయసు లెక్క చేయకుండా నూటికి ఎంత వస్తే అంత మాట అనేవారు. సాక్షాత్ అసెంబ్లీలోనే చంద్రబాబు సతీమణి గురించి నీచంగా మాట్లాడారు. అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే వల్లభనేని వంశీ మోహన్ జోలికి పోలేదు ప్రభుత్వం. కానీ తన పాత తప్పులు ఎక్కడ బయట పడతాయో.. అని కొత్త తప్పులు చేశారు వల్లభనేని వంశీ మోహన్. ఏకంగా టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తిని బెదిరించారు. ఏరి కోరి కష్టాలను తెచ్చుకున్నారు. అలా ప్రభుత్వాన్ని కెలికి ఇబ్బందులు తెచ్చుకున్నారు. అంటే ప్రభుత్వం వారి జోలికి వెళ్లలేదు. ప్రభుత్వం జోలికి వారు వచ్చారన్నమాట.వైసీపీ హయాంలో సీనియర్ మంత్రులుగా ఉన్న చాలామంది ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నారు. ఎందుకంటే వారు రాజకీయాల్లో తమ కోసం తాము పని చేశారు. కానీ దూకుడు కలిగిన నేతల మనస్తత్వాన్ని గ్రహించారు జగన్. తన రాజకీయం కోసం వారిని పావులుగా వాడుకున్నారు. అయితే ఇప్పుడు వారే మూల్యం చెల్లించుకుంటున్నారు. తమపై వస్తున్న కొత్త కేసులతోనే తాము లోపల కు వెళ్లడం ఖాయమన్న వారు సైలెంట్ అవుతున్నారు. ఈ విషయంలో కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు చాలా జాగ్రత్త పడ్డారు. అవసరమైన మాటలను మాత్రమే ఆడుతున్నారు. చర్యలకు దిగడం లేదు కూడా..

## ఆస్ట్రేలియాతో నాలుగో టీ20.. కోహ్లీ రికార్డ్ సమం చేసే దిశగా అభిషేక్ శర్మ





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో టీమిండియా ఓపెనర్ అభిషేక్ అద్భుతంగా రాణిస్తున్నాడు. తన సూపర్ ఫామ్ ను కొనసాగిస్తూ తగ్గేదే లేదంటున్నాడు. ప్రత్యర్థి ఎవరైనా.. వేదిక ఎక్కడైనా.. బౌలర్ ఎవరైనా విధ్వంసకర బ్యాటింగ్ తో పరుగుల వరద పారిస్తున్నాడు. ఈ సిరీస్ లో ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్ ల్లో 112 పరుగులు చేసి ఈ సిరీస్ లో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ యావరేజ్ 37.33 కాగా.. స్ట్రైక్ రేట్ 167.16. సూపర్ ఫామ్ లో ఉన్న అభిషేక్ ఒక అరుదైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. ఇండియాలో కోహ్లీ రికార్డుపై కన్నేశాడు. అభిషేక్ శర్మ అంతర్జాతీయ టీ20 ఫార్మాట్ లో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో 36.96 యావరేజ్ తో 192.20 స్ట్రైక్ రేట్‌తో 961 పరుగులు చేశాడు. 1000 పరుగులు పూర్తి చేయడానికి అభిషేక్ ఇంకా 39 పరుగుల దూరంలో ఉన్నాడు. గురువారం (నవంబర్ 6) ఆస్ట్రేలియాతో జరగబోయే నాలుగో టీ20లో అభిషేక్ 39 పరుగులు చేస్తే అంతర్జాతీయ టీ20 క్రికెట్ లో ఇండియా తరఫున ఫాస్టెస్ట్ 1000 రన్స్ చేసిన ప్లేయర్ గా కోహ్లీ రికార్డ్ సమం చేస్తాడు. కోహ్లీ 27 ఇన్నింగ్స్ ల్లో 1000 పరుగులు చేసి టాప్ లో కొనసాగుతున్నాడు. ఓవరాల్ గా ఈ లిస్ట్ లో ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ మలన్ ఉన్నాడు. ఈ ఇంగ్లాండ్ క్రికెటర్ కేవలం 24 ఇన్నింగ్స్ ల్లోనే 1000 పరుగులు పూర్తి చేసుకొని ఆల్ టైం టాప్ లో ఉన్నాడు. ఇటీవలే అభిషేక్ శర్మ ఐసీసీ చరిత్రలోనే అత్యధిక పాయింట్లు అందుకున్న బ్యాటర్‌గా వరల్డ్ రికార్డు నెలకొల్పాడు. ఆసియా కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన అభిషేక్.. 2020లో డేవిడ్ మలాన్ (919 పాయింట్లు) పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. ఆసియా కప్ లో ఈ పంజాబీ స్టార్ 314 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. యావరేజ్ 44 కాగా.. స్ట్రైక్ రేట్ 200 కావడం విశేషం. ఈ క్రమంలో అభిషేక్ తన టీమ్ మేట్స్ సూర్యకుమార్ యాదవ్ (912), విరాట్ కోహ్లీ (909) హయ్యెస్ట్ రేటింగ్ పాయింట్లను కూడా అధిగమించాడు. ఆస్ట్రేలియాతో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా గురువారం (నవంబర్ 6) టీమిండియా నాలుగో టీ20 మ్యాచ్ ఆడనుంది. ఇప్పటికే మూడు టీ20 మ్యాచ్ లు

ముగిస్తే 1-1 తో సమంగా నిలిచాయి. ఇరు జట్ల మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. శుక్రవారం (అక్టోబర్ 31) మెల్ బోర్న్ వేదికగా జరిగిన రెండో టీ20లో ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో ఘన విజ యం సాధించి 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మూడో టీ20 ఆదివారం (నవంబర్ 2) జరిగితే ఇండియా 5 వికెట్ల తేడాతో ఘన విజయంసాధించి 1-1 తో సమం చేసింది.

## నాలుగో టీ20లో బుమ్రా, గిల్‌కు రెస్ట్.. టీమిండియా ప్లేయింగ్ 11 ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియతో జరగనున్న నాలుగో టీ20కి టీమిండియా సిద్ధమవుతోంది. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా గురువారం (నవంబర్ 6) జరగనున్న నాలుగో టీ20కి క్వీన్స్‌ల్యాండ్ లో కర్రారా ఓవల్ స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. ఇప్పటికే సిరీస్ లో మూడు టీ20 మ్యాచ్ లు జరిగితే 1-1తో సమంగా నిలిచాయి. ఇరు జట్ల మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. సిరీస్ గెలవాలంటే ఇరు జట్లు చివరి రెండు మ్యాచ్ ల్లో గెలవాలి. నాలుగో టీ20లో గెలిచిన జట్టుకు సిరీస్ ఓడిపోయే ఛాన్స్ ఉండదు. దీంతో రెండు జట్లు గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ 11 ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం..

అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ఆరంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గిల్ మూడు ఫార్మాట్ లు ఆడుతూ ఇప్పటికే బాగా అలిసి పోయాడు. నవంబర్ 14 నుంచి సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దీంతో చివరి రెండు టీ20 లకు గిల్ కు రెస్ట్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మూడో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ఆడతాడు. గత కొంతకాలంగా సూర్య విఫలమవుతున్నా.. ఒక్కసారి ఫామ్ లోకి వస్తే ఎంత ప్రమాదకరమో అందరికీ తెలుసు. నాలుగో స్థానంలో తిలక్ బ్యాటింగ్ కు వస్తాడు. ఐదో ప్లేస్‌లో వికెట్ కీపర్ కమ్ ఫినిషర్‌గా జితేష్ శర్మ ఆడతాడు. ఆరో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ శివమ్ దూబే బ్యాటింగ్ కు వచ్చే అవకాశాలున్నాయి. ఏడో స్థానంలో ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ స్థానానికి ఎలాంటి ఢోకా లేదు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ స్వదేశానికి రావడంతో స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్ టన్ సుందర్ కొనసాగుతాడు. యార్కర్ల వీరుడు జస్ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చే ఛాన్స్ ఉంది. అర్షదీప్ సింగ్ తో పాటు హర్షిత్ రానా, వరుణ్ చక్రవర్తి ప్లేయింగ్ 11 లో ఆడనున్నారు. ఒకవేళ గిల్, బుమ్రాలకు రెస్ట్ అవసరం లేదని భావిస్తే నాలుగో టీ20లో ఆడిన జట్టుతోనే టీమిండియా

**ఇండియా ప్లేయింగ్ 11 (అంచనా):**

అభిషేక్ శర్మ, సంజు శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్, జితేష్ శర్మ, శివమ్ దూబే, వాషింగ్ టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రానా, అర్షదీప్ సింగ్

## నెక్స్ట్ లెవల్ ఎలివేషన్: ప్రతిష్టాత్మక టోర్నీకి గ్రాండ్ వెల్కమ్.. హెలికాప్టర్‌లో సిడ్నీకి యాషెస్ ట్రోఫీ




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ప్రస్తుతం యాషెస్ ఫీవర్ నడుస్తోంది. ప్రతిష్టాత్మకమైన ఈ మెగా టోర్నీ నవంబర్ 21 నుంచి ప్రారంభం కానుంది. ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ పెర్త్ వేదికగా నవంబర్ 21 నుంచి స్టార్ట్ కానుంది. సొంతగడ్డ కావడంతో ఆస్ట్రేలియా ఫేవరేట్ గా బరిలోకి దిగుతోంది. ఈ మెగా సిరీస్ కు 16 రోజుల సమయం మాత్రమే ఉంది. సొంతగడ్డపై జరగబోయే ఈ టెస్ట్ సిరీస్ ను ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా ఉంది. మరోవైపు 2015 నుంచి యాషెస్ గెలవని ఇంగ్లాండ్ ఎలాగైనా ఆసీస్ కు షాక్ ఇవ్వాలని చూస్తోంది. యాషెస్ ట్రోఫీ ఎంట్రీనే ఓ రేంజ్ లో జరిగింది. సిడ్నీలో ఈ ప్రతిష్టాత్మక ట్రోఫీ హెలికాప్టర్ లో ద్వారా తీసుకొని వచ్చారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లో ఐకానిక్ ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ స్టీవ్ వా చేతుల మీదుగా యాషెస్ ట్రోఫీ ఆవిష్కరించబడింది. ట్రోఫీ హెలికాప్టర్ లో రావడంతో సిరీస్ నెక్స్ట్ లెవల్లో ఉంటుందని ఫ్యాన్స్ అంచనాకు వచ్చేశారు. ఇప్పటికే ఇరు దేశాలు తమ స్క్వాడ్ లను ప్రకటించేశాయి. ఆస్ట్రేలియా క్రికెటర్లు యాషెస్ ప్రాక్టీస్ లో భాగంగా నెట్స్ లో తీవ్రంగా చెమటోడుస్తున్నారు. త్వరలోనే ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియా చేరుకోనుంది. క్రికెట్ లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగే యాషెస్ కు స్పెషల్ క్రేజ్ ఉంది. క్రికెట్ లో తొలి మ్యాచ్ నుంచి వీరి మధ్య సమరం ఇప్పటికీ ఓ రేంజ్ లో కొనసాగుతోంది. నవంబర్ 21 నుంచి ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ స్టార్ట్ అవుతుంది. ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆస్ట్రేలియాలో జరగనుంది. 1882లో తొలిసారి యాషెస్ సిరీస్ జరిగింది. ప్రతి రెండేళ్లకోసారి ఈ ప్రతిష్టాత్మక సిరీస్ వచ్చినప్పుడల్లా క్రికెట్ ప్రపంచంలో చర్చ జరుగుతూనే ఉంటుంది. చివరిసారిగా ఇంగ్లాండ్ లో జరిగిన యాషెస్ 2-2 తో సమమైంది. తొలి రెండు టెస్టులు ఆస్ట్రేలియా గెలిస్తే చివరి మూడు టెస్టుల్లో ఇంగ్లాండ్ రెండు టెస్టులు గెలిచింది. ఒక మ్యాచ్ డ్రా గా ముగిసింది. అంతకముందు 2021-22 యాషెస్ లో ఆస్ట్రేలియా 4-0తో గెలిచింది. ఆస్ట్రేలియా చివరి 15 స్వదేశీ టెస్టుల్లో రెండింటిలో మాత్రమే ఓడిపోయింది. ఓవరాల్ గా ఇప్పటి వరకూ చరిత్రలో మొత్తం 330 యాషెస్ టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఆస్ట్రేలియా 136 టెస్టులు, ఇంగ్లండ్ 108 టెస్టులు గెలవగా.. 91 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఇటీవలే ఇండియాతో ఇంగ్లాండ్ 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-2 తో సమం చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా వెస్టిండీస్ పై 3-0 తేడాతో గెలిచింది.

# మనోజ్ ముందు జాగ్రత్త.. ఆ హీరోల ఎఫెక్ట్ పడిందా?





మంచు మనోజ్.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా అటు అభిమానులతోనే కాదు ఇటు సినీ సెలబ్రిటీలతో కూడా మంచి సత్సంబంధాలు కొనసాగిస్తూ భారీ పాపులారిటీ సొంతం చేసుకున్నారు. మంచు మోహన్ బాబు వారసుడిగా సినీ ఇండస్ట్రీలోకి చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన మనోజ్ హీరోగా సత్తా చాటి.. వ్యక్తిగత కారణాలవల్ల తొమ్మిదేళ్లు ఇండస్ట్రీకి దూరమయ్యారు.. ఇటీవలే మళ్లీ రీఎంట్రీ ఇచ్చారు. అందులో భాగంగానే భైరవం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి పరవాలేదు అనిపించకున్న మనోజ్.. ఆ తర్వాత వచ్చిన మిరాయ్ సినిమాతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చేసారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడిగా తొలి ప్రయత్నంలో చేసిన చిత్రం మిరాయ్. తేజ సజ్జ హీరోగా, రితిక నాయక్ హీరోయిన్ గా .. జగపతిబాబు, శ్రియశరణ్ , గెటప్ శ్రీను తదితరులు కీలకపాత్రలు పోషిస్తూ తెరకెక్కిన చిత్రం ఇది. సెప్టెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా వందకోట్ల క్లబ్లో చేరి రికార్డు సృష్టించింది. జియో హాట్ స్టార్ వేదికగా ఓటీటీలో కూడా స్ట్రీమింగ్ అవుతూ.. మంచి రేటింగ్ అందుకుంటుంది.

ఇందులో విలన్ పాత్ర పోషించి అందరిని అబ్బురపరిచారు మంచు మనోజ్. హీరోగా కంటే విలన్ పాత్రకి ఎక్కువ క్రేజ్ లభించింది. అలా ఈ మిరాయ్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న మనోజ్ కి.. ఇప్పుడు బాలీవుడ్ నుండి వరుసగా అవకాశాలుస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ అవకాశాలను మనోజ్ సున్నితంగా తిరస్కరిస్తూ తెలుగులోనే సినిమాలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. అంతేకాదు బాలీవుడ్ సినిమాలను తిరస్కరించి ఇప్పుడు ఒక టాలీవుడ్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా తెలుస్తోంది. మనోజ్ తీసుకున్న ఈ నిర్ణయంపై అభిమానులలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి అని చెప్పవచ్చు. వాస్తవానికి ఎవరైనా సరే బాలీవుడ్లో అవకాశాలు వచ్చాయి అంటే కచ్చితంగా రిజెక్ట్ చేయరు. పైగా బాలీవుడ్లో అవకాశం కోసం ఎదురుచూస్తారు కూడా.. అలాంటి బాలీవుడ్ నుంచి స్వయంగా అవకాశాలు తలుపు తట్టినా.. మంచు మనోజ్ మాత్రం తిరస్కరించడంతో పలు రకాల కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. గతంలో చిరంజీవి, రామ్ చరణ్, ఎన్టీఆర్ ఇలా బడా స్టార్ హీరోలు అంతా కూడా బాలీవుడ్ లో సినిమాలు చేసి డిజాస్టర్ ను మూటగట్టుకున్నారు. అందుకే ఆ హీరోల చిత్రాల ఫలితాల ప్రభావం ఇప్పుడు మంచు మనోజ్ పై భారీ ప్రభావాన్ని చూపించిందని.. అందుకే ముందు జాగ్రత్తగా మేల్కొని బాలీవుడ్ చిత్రాలకు అంగీకరించడం లేదు అంటూ కొంతమంది నెటిజన్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మంచు మనోజ్ ఇప్పుడు బాలీవుడ్ అవకాశాలను తిరస్కరిస్తూ టాలీవుడ్ లోనే సినిమాలు చేయడానికి ఆసక్తి కనబరిస్తుండడం హాట్ టాపిక్ గా మారింది.

మంచు మనోజ్ నటిస్తున్న చిత్రాల విషయానికి వస్తే.. అహం బ్రహ్మాస్మి.. శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకత్వం వహించిన తెలుగు చిత్రం ఇది. 2025 డిసెంబర్ 20న విడుదల కాబోతోంది. అలాగే వాట్ ది ఫిష్.. వరుణ్ కొరుకుంద దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంతో పాటు నూతన దర్శకుడు నవీన్ కొల్లి దర్శకత్వం వహిస్తున్న రక్షక్ అనే సినిమాలో కూడా నటిస్తున్నారు. అలాగే అంతర్జాతీయ సీరిస్ గా రూపుదిద్దుకుంటున్న బ్లాక్ స్వోర్డ్ లో మనోజ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com